శ్రీరస్తు.

విషయసూచిక.

విషయసూచిక - ముగిసెను.

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

వైశ్యకమలాకరము - తెనుగు తాత్పర్యసహితము.

(*) విఘ్నేశ్వరపూజా. (*)

(౧) ఓంనమోదేవేభ్యోనమో ఋషిభ్యోనమోహరిభ్యః। అశేషవిద్వజ్జనానాంకులస్వామినఃనమః మమధర్మపత్న్యాః గర్భాధానసుముహూర్తమస్త్వితిభవంతోబ్రువంతు। సుముహూర్తమస్తు। ప్రాణానాయమ్యసంకల్ప్య ఏవంగుణవిశేషణవిశిష్టాయాం శుభతిథౌకరిష్యమాణస్యకర్మణః। నిర్విఘ్నపరిసమాప్త్యర్థం ఆదౌశ్రీవిఘ్నేశ్వరప్రీత్యర్థం గణాధిపతిపూజాంఆచరిష్యే సుముఖశ్చైకదంతశ్చ। శుక్లాంబరధరందేవం। శ్రీగణాధిపతయేనమః। అస్మిన్మండలమధ్యేగణపతయేనమః। సిద్ధివినాయకదేవతాభ్యోనమః ధ్యానంనమః సిద్ధివినాయకాయనమః ఆవాహనంనమః సిద్ధివినాయకాయనమః ఆసనంనమః సిద్ధివినాయకదేవతాభ్యోనమః పాదయోఃఅర్ఘ్యంనమః సిద్ధివినాయకాయనమః ముఖేఆచమనంసిద్ధివినాయకాయనమః స్నానంనమః సిద్ధివినాయకాయనమః వస్త్రంనమః సిద్ధివినాయకాయనమః అక్షతాంనమః సిద్ధివినాయకాయనమః గంధంనమః సిద్ధివినాయకాయనమః పుష్పంనమః సుముఖాయనమః ఏకదంతాయనమః కపిలాయనమః గజకర్ణికాయనమః లంబోదరాయనమః వికటాయనమః విఘ్నరాజాయనమః విఘ్ననాశాయనమః గణాధిపాయనమః ఫాలచంద్రాయనమః హేరంబాయనమః గజాననాయనమః సర్వసిద్ధిప్రదాయకాయనమః పుష్పంనమః సిద్ధివినాయకాయనమః ధూపంనమః సిద్ధివినాయకాయనమః దీపంనమః సిద్ధివినాయకాయనమః నైవేద్యంనమః సిద్ధివినాయకాయనమః హస్తప్రక్షాళనంనమః ముఖప్రక్షాళనంనమః సిద్ధివినాయకాయనమః కరోద్వర్తనార్థేచందనంనమః సిద్ధివినాయకాయనమః మహానీరాంజనదీపంనమః సిద్ధివినాయకాయనమః మంత్రపుష్పంనమః సిద్ధి

వినాయకాయనమః ప్రదక్షిణంనమః నమస్కారాన్నమఃసిద్ధివినాయకాయనమః ప్రార్థనంనమః యస్యస్మృత్యా॥

(౧) తా॥ విఘ్నేశ్వరపూజ॥ అభ్యంజనస్నానము మొదలగు మంగళకృత్యములను నెరవేర్చుకొని సకలవిద్వజ్జనులకును, కులస్వామికిని, నమస్కారమును జేసి సంకల్పమును జేసి "మమధర్మపత్న్యాః ... సుముహూర్తమస్తు,, అని చెప్పి ప్రాణాయామ సంకల్పములను జేసి "సుముఖశ్చైకదంతశ్చ,, అనునదిమొదలుకొని చెప్పబడినవిధముగ "యస్యస్మృత్యా,, అనువఱకునుగల మంత్రములచేత విఘ్నేశ్వరపూజను జేయవలయును.

——* వాస్తుపూజా. *——

(౨) భూమింగోమయేనలిప్య। రంగవల్యాద్యలంకృత్య। పాత్రస్థితతండులంనిధాయఅష్టదళపద్మంలిఖ్య। ద్వౌకలశౌప్రతిష్ఠాప్య। గంగాజలంపూరయిత్వా। పూజయామివిశుద్ధ్యర్థం పుణ్యాహంసర్వకర్మసు। అస్మిన్‌కలశద్వయేవాస్తువారణమావాహయామినమః। వాస్తుదేవతాభ్యోధ్యానావాహనాదిసర్వోపచారపూజాంకృత్వా। కలశస్యముఖేవిష్ణుకంఠేరుద్రసమాశ్రితః। ఆయాంతుదేవపూజార్థందురితక్షయకారకః। ఆయాంతుసకుటుంబస్యదురితక్షయకారకః। యత్రయోగీశ్వరఃకృష్ణో। స్మృతేసకలకల్యాణంనమః సర్వమంగళమాంగల్యేత దేవలగ్నం—లక్ష్మీనారాయణాభ్యాంనమః ఉమామహేశ్వరాభ్యాంనమః వాణీహిరణ్యగర్భాయనమః। శచీపురందరాభ్యాంనమః అమ్బాదైన్యనమఃదిగ్గణక్షేత్రపాలకమాతృభ్యోనమః వైశ్యాచార్యేభ్యోనమః ఇష్టదేవతాభ్యోనమఃసర్వేభ్యోబ్రాహ్మణేభ్యోనమః సుముహూర్తమస్త్విత్యాశీర్వంతో బ్రువంతు సుముహూర్తమస్తు॥

(౨) తా॥ వాస్తుపూజ॥ అట్లువిఘ్నేశ్వరపూజను జేసినపిమ్మట భూమినిగోమయముచేతనలికి రంగవల్యాదులచేత నలంకరించి పాత్రములో నితండులములనుబోసి యాబియ్యమునీద ఎనిమిదిదళములుగల పద్మమునువ్రాసి రెండుకలశములను బెట్టి వానియందు గంగోదకమునుబోసి "పూజయామివిశుద్ధ్యర్థమ్,, అనునదిమొదలుకొని "బ్రువంతుసుముహూర్తమస్తు,, అనువఱకును చెప్పబడిన మంత్రములచే వాస్తుదేవతను పూజింపవలయును.

* పుణ్యాహవాచనమ్. *

(3) అథపాణినాయమ్యసంకల్ప్య। ఏవంగుణేత్యాదిశుభతిథౌ। యజమానస్య ధర్మపత్న్యాః ప్రథమరజోదర్శనకాలే ఆదిత్యాది నవగ్రహాణాంశుభఏకాదశస్థాన ఫలావాప్త్యర్థంగర్భాధానాంగభూతంతంత్రోక్తప్రకారేణ పునఃసంధానాంగభూతంస్థలశుధ్యర్థం మహాజనైర్వ్యాసోక్తపుణ్యాహంవాచయిత్వాగంధాః పాంతుసుమంగల్యంచాస్తు। అక్షతాఃపాంతు ।ఆయుష్యమస్తు। పుష్పాణిపాంతుసౌశ్రేయమస్తుతాంబూలంపాంతు।ఆయుష్యమస్తు।దక్షిణాఃపాంతుబహుధేయంచాస్తు । సమస్తదేవతాతుష్టిరస్త్వితి భవంతోబ్రువంతు । దేవతాఃతుష్యంతాం । వాస్తునారణకుంభంచగంగాసలిలపూరితం। తుష్ట్యర్థంసర్వదేవేభ్యోసర్వకర్మసుభావహం । గంగాతుంగాపురస్తాత్భద్రోత్తరాతా సార్వకాలేతుష్యంతాందీర్ఘమాయుః । ఆదిత్యాదినవగ్రహశాంతిః। ఈశాన్యదిగ్భాగేధనధాన్యసమృద్ధిరస్తు। ఇంద్రాద్యష్టదిక్పాలానాంశాంతిః। నైఋత్యాదిదిగ్భాగేధనధాన్యసమృద్ధిరస్తు। ఇంద్రాగ్నియసోమాఃకలశేదీర్ఘమాయుః। వేద్యాస్తోత్రంతుపుణ్యాహేఇంద్రాద్యాఃసర్వదేవతాః। వసిష్టాదిఋషీణాంచపాంతునోస్వస్తివాచనం । బ్రహ్మవిష్ణుశ్చరుద్రశ్చతిథికర్ణాచవాసరః। ముహూర్తంఋక్షయుక్తానాం పాంతునోస్వస్తివాచనః। శుభక్రియాంచసౌభాగ్యందిగ్దేవామానవాస్తథా । విశ్వేదేవాస్తథాగ్నిశ్చపాంతునోస్వస్తివాచనం। ఋషిశ్ఛందస్తథాచార్యాఃవేదేషుసద్విజాస్తథా। శ్రద్ధాబుద్ధాచసర్వస్వంపాంతునోస్వస్తివాచనం। భగవత్యోమహాశాంతింభగవాన్శంకరస్మృతః।సపత్న్యాసగణాస్సర్వేపాంతునోస్వస్తివాచనం।సర్వేషాంగ్రామదేవాశ్చసభృత్యాకులదేవతాః । లక్ష్మీదేవీమహాదేవీపాంతునోస్వస్తివాచనం। ఆదిత్యచంద్రభౌమశ్చబుధజీవశ్చభార్గవః। శనీరాహుస్తథాకేతుపాంతునోస్వస్తివాచనం। ప్రీయతాంభగవాన్విష్ణుపాతునోస్వస్తివాచనం। ప్రీయతాం సర్వదేవాశ్చ ప్రీయంతాంగ్రామదేవతాః। ప్రీయంతాంకాద్రవేయాశ్చపాంతునోస్వస్తివాచనం। స్తుతౌపుణ్యాహకాలేన లక్ష్మీపుణ్యాస్తువర్ధనం । పరితః స్వస్తిభిఃస్తోత్రంశుభకర్మాణివర్ధతాం। ఇతిస్తోత్రంపఠిత్వా। అథమార్జనంఅగ్నిరివశుచిర్భవ। శ్రీకాంతేశం=విశ్వేదేవాశ్చయజ। శుభంశుభంశోభనంక్రియావర్ధతాం=దీర్ఘమాయుః । ఇతిశ్రీవ్యాసోక్తపుణ్యాహసంజ్ఞేదేన మమకృతస్తోత్రసాంగతాసిద్ధిరస్త్వితిభవంతోబ్రువంతు। ఇతిపుణ్యాహవాచన సమాప్తిః॥

(౩) తా॥ పుణ్యాహవాచనము॥ అట్లుకలశద్వయమునందును, వాస్తు దేవతను పూజించినపిమ్మట ప్రాణాయామసంకల్పములను జేసి "యజమానస్య ధర్మపత్న్యాః,, అనునదిమొదలుకొని "సిద్ధిరస్త్వితిభవంతో బ్రువంతు,, అనునటుకును చెప్పబడినవిధముగా పుణ్యాహవాచనమును జేయవలయును.

——* నాందీమాతృకాపూజనమ్. *——

(౪) ఏవంగుణేత్యాదిశుభతిథౌ। యజమానస్యకాంతాయాః గర్భాధానాంగభూతంనాందీఆవాహనంఆచరిష్యే । తండులోపరిహరిద్రాస్వర్ణసహితబ్రాహ్మ్యాదిసప్తమాతృకాపూజయిత్వా। బ్రాహ్మ్యాదిసప్తమాతృకాదేవతాభ్యోనమః ధ్యానాది ఉపచారపూజాంశోభనదేవతాప్రీత్యర్థంనాందీఇడాపుణ్యాహవాచనంఆచరిష్యే।ఇడాదేవీసరస్వతీశోభనేశుభదాయినీ।బ్రాహ్మ్యాదిమాతృకానాంచమోదయేత్సర్వదేవతాః। శుభంశోభనంనాందీఆవాహనాదిసుముహూర్తమస్తు। ఇతినాందీఆవాహనసమాప్తిః॥

(౪) తా॥ నాందీమాతృకాపూజనము॥ పుణ్యాహవాచనమైన పిమ్మట సంకల్పమును జేసి "యజమానస్యకాంతాయాః గర్భాధానాంగభూతం నాందీఆవాహనమ్,, అనునదిమొదలుకొని "నాందీఆవాహనాదిసుముహూర్తమస్తు,, అనునటుకును చెప్పబడిన మంత్రములచేత నాందీమాతృకా పూజను చేయవలయును.

——* నాందీతర్పణమ్. *——

(౫) ఏవంగుణవిశేషణవిశిష్టాయాం శుభతిథౌ యజమానస్య ధర్మపత్న్యాఃగర్భాధానాంగభూతంనాందీతర్పణంఆచరిష్యే—నాందీవిశ్వేదేవానాంఅర్ఘ్యంనమః నాందీప్రపితామహపితామహతత్పితరః గోత్రపాద్యార్ఘ్యాదీన్నమః। విశ్వేదేవాః పాద్యార్ఘ్యాసనంనమః। నాందీప్రపితామహపితామహమాతరఃగోత్రః। పాద్యార్ఘ్యాసనంనమః। విశ్వేదేవాఃపాద్యార్ఘ్యాసనంనమః। నాందీసపత్నీకమాతామహామాతుః పితామహామాతుః ప్రపితామహగోత్రపాద్యార్ఘ్యాసనంనమః। సకలారాధనేస్వర్చితమస్తు। హిరణ్యాక్షతాన్గృహ్య పృధివ్యాంసర్వభూతాని సాగరాఃసర్వదేవతాః । నాందీద్రవ్యంగృహీష్యామోకరిష్యేకర్మసిద్ధయే । ఇదంనాందీద్రవ్యేణనాందీశోభనదేవతాఃప్రియంతు। ఇతినాందీసమాప్తిః॥

(౫) తా॥ నాందీతర్పణము॥ నాందీమాతృకాపూజను చేసినపిమ్మట

"ఏవంగుణవిశేషణవిశిష్టాయాంశుభతిథౌ,, అనునది మొదలుకొని "నాందీశోభనదేవతాః ప్రీయంతు,, అనువఱకును చెప్పబడినమంత్రములచేత నాందీతర్పణమును చేయవలయును.

——✻ అగ్నిప్రతిష్ఠాపనమ్. ✻——

(౬) అథపాణిగ్రహణానాయమ్యసంకల్ప్యఏవంగుణేత్యాదిశుభతిథౌ యజమానస్యధర్మపత్న్యాః ప్రథమరజోదర్శనకాలే ఆదిత్యాదినవగ్రహాణాంశుభఏకాదశస్థానఫలావాప్త్యర్థంపురాణోక్తప్రకారేణ పునఃసంధానాఖ్యంకర్మకరిష్యమాణః స్థలశుద్ధ్యర్థంస్థండిలోల్లేఖనాద్యగ్నిప్రతిష్ఠాపనంఆచరిష్యే వాలుకామండలస్యోపరిస్థండిలేనిధాయదర్భాద్వయమేకసమిధంగృహీత్వాదక్షిణోత్తరేరేఖాంలిఖిత్వా। పూర్వవిద్ధాంరేఖాంకృత్వాఅగ్నింప్రజ్వాల్యతద్వయంసమిధంఈశాన్యభాగేవిసృజ్యఅగ్నిప్రతిష్ఠాపనంఆచరిష్యే । మహాతేజంస్వర్ణవర్ణంతేజోమంతంహుతాశనం। ద్వ్యాశక్తిసహితం దేవంమండలేశానసంస్థితం। ఇత్యగ్నింప్రతిష్ఠాప్య। అగ్నిమావాహనం। ఆచరిష్యే। ఏహ్యగ్నేఇహలోకేచఇంద్రాదికాలసంస్థితాః। ఇత్యగ్నిమావాహనం। ఆచరిష్యే । జ్వలితఃసప్తజిహ్వోనాంత్వనోవర్ణః। ఇత్యగ్నిమావాహనం। వేదగృహ్యసమిధౌద్వేగృహీత్వా తదేవసమిధోఃకృత్యయానైఋత్యాగ్నేయచతుర్దిక్షుసమిధః నిధాయఅస్యాయంక్రమః।। భూతప్రేతపిశాచాద్యారాక్షసావిఘ్నకారిణః । రక్షణార్థంక్రియాంఅత్రసమిధందిక్షు క్షిపేత్। అగ్నిమూర్తిధ్యానంఆచరిష్యే । సప్తజిహ్వాద్విశీర్షశ్చమేషారూఢస్తథైవచ। శక్తిద్వయసమేతశ్చవిశ్వమూర్తిహుతాశన। త్రయస్త్రింశతిదేవానాంత్వంముఖేతృప్తిమానసః ।ప్రార్థనాంమనసావందేక్షేత్రంమేసంప్రసాదయ। ప్రాఙ్ముఖాగ్నేమమసన్ముఖోభవ। అగ్నిమలంకరిష్యే। అగ్నయేనమః। వహ్నయేనమః। వీతిహోత్రాయనమః। ధనంజయాయనమఃజాతవేదసేనమఃతనూనపాయనమఃదేవప్రియాయనమః శ్రీయజ్ఞపురుషాయనమఃఇత్యలంకృత్య। పాణిగ్రహణానాయమ్య। సంకల్ప్య। ఏవంగుణేత్యాదిశుభతిథౌ। యజమానస్యకుటుంబస్యక్షేమస్థైర్య ఆయురారోగ్యఐశ్వర్యాభివృద్ధ్యర్థం గర్భాధానాంగభూతం ఆదిత్యాదినవానాంగ్రహాణాంప్రీత్యర్థం వ్యాసోక్తప్రకారేణనవగ్రహహోమాఖ్యంకర్మఆచరిష్యే। అత్రఅన్వాధానః। తత్తద్యథాసంభవదేవతానాం యథాసంభవద్రవ్య పరిహారార్థం యథాసంభవక్రియమాణంఅన్వాధానం। ఆదిత్యాదినవగ్రహాణాంనామానితదధిదేవతాప్రత్యధిదేవ

తానామానిప్రత్యేకంతంతోః క్తప్రకారేణసమిధాజ్యంతండులైశ్చ పృథక్పృథక్ దేవతానామాస్యైకైకప్రకారేణసమిధాజ్యతండులైశ్చ ఏవంప్రకారేణసమిధోఆచరిష్యే। అగ్నయేనమః । అస్మిన్నవగ్రహమేఖామేఅన్వాధానప్రయుక్తాఃసుముహూర్తమస్తు। ప్రాగావిదిత్యసంమార్జనం । ఉత్తరాగ్రాన్ప్రాగగ్రాన్ దర్భానాస్తీర్య॥

(౬) తా॥ అగ్నిప్రతిష్ఠాపనము॥ అట్లునాందిసమాప్తమైన పిమ్మట ప్రాణాయామసంకల్పములను జేసి "యజమానస్యధర్మపత్న్యాః,, అనునది మొదలుకొని "ప్రాగగ్రాన్దర్భానాస్తీర్య,, అనువఱకును చెప్పబడినవిధిచేత అగ్నిప్రతిష్ఠాపనమునుజేయవలయును.

—— * అథగ్రహారాధనం. * ——

(౭) అథప్రాణానాయమ్యసంకల్ప్య। ఏవంగుణేత్యాదిశుభతిథౌ। యజమానస్యధర్మపత్న్యాఃప్రథమరజోదర్శనకాలే ఆదిత్యానాంనవానాంగ్రహాణాంశుభఏకాదశఫలావాప్త్యర్థం। గర్భాధానాంగభూతంగర్భాధానకాలేసుముహూర్తసిద్ధ్యర్థం పురాణోక్తప్రకారేణ భూప్రార్థనాదికలశస్థాపనంఆచరిష్యేసముద్రమేఖలేదేవి పర్వతస్తనమండలే । విష్ణుపత్నినమస్తుభ్యం భూమిదేవినమోస్తుతే। ఇతిభూమిప్రార్థనా। గంగేచయమునేచైవ। ఇతికలశస్థాపనం। శిరశ్శ్రోత్రేతథానాసాఃఓష్టజింహాస్తథైవచ । కంఠేకుక్షౌచహృదయేకటిబాహూస్తథాంగుళం। ఊరూజాన్వోశ్చపాదాంతం తత్తన్న్యాసపూరితం। పంచప్రాణప్రతిష్ఠాఖ్యాసన్నిధింకురుసర్వదా। ఇతిప్రాణప్రతిష్ఠాపనం। గణపతిపూజనం। ఆదిత్యాదినవగ్రహాన్ ఆచరిష్యే । వేదీమధ్యేలలితకమలేకర్ణికాయాంతరస్థః సప్తాశ్వశ్చోరుణరుచిరవపుఃసర్వదస్త్వంద్విబాహుః। సూత్రేరమ్యేబహువిధగుణేకాశ్యపాన్వేపసూతః కాళింగాఖ్యోవిషయజనితఃప్రాఙ్ముఖంపద్మహస్తః॥ఆదిత్యరక్తవర్ణసహిత వర్తులాకారమండలే గోధూమరాశౌ వేదీమధ్యేసూర్యగ్రహమావాహయామి । చంద్రగ్రహమావాహనంనమఃఆచరిష్యే। ఆగ్నేయభాగే స్వరథోదశాశ్వశ్శ్వేతోయమునదేశజశ్చ । ప్రత్యఙ్ముఖస్థశ్శుభ్రసఖీ తేగదావరాంకోహిమగుంశశాంకః। చంద్రం। శ్వేతవర్ణంసహితసూర్యస్య ఆగ్నేయదిగ్భాగే చతురస్రాకారమండలే తండులరాశ్యోపరి చంద్రగ్రహమావాహయామి । యామ్యేగదాశక్తిధరాసుశీలఃవర ప్రదోయామ్యముఖోతిరస్థః । అవన్తిసరిత్తోత్యకరత్రికోణోగోత్రేభరద్వాజకులే ప్రసూ

తః। అంగారకగ్రహం రక్తవర్ణ సహితసూర్యగ్రహస్య దక్షిణదిగ్భాగే త్రికోణా
కారమండలే బిల్వరాశ్యోపరి కుజగ్రహమావాహయామి। బుధగ్రహారాధనంఆచ
రిష్యే। ఉదఙ్ముఖో మాగధదేశజశ్చ ఆత్రేయగోత్రశ్చరమండలశ్చ । సఖడ్గచ
ర్మాసిగదాధరో గ్రశ్చైశాన్యభాగే వరదః ప్రశాంతః । బుధగ్రహమావాహయా
మి। సహితసూర్యగ్రహస్య ఈశాన్యదిగ్భాగే బాణాకారమండలే ముద్గరాశ్యోప
రిబుధగ్రహమావాహయామి। బృహస్పతిగ్రహంఆచరిష్యే । సౌమ్యేచదత్తేచతు
రస్రపీఠేగతే స్థితస్సౌమ్యముఖః సుపీతః। దండాక్షమాలీజపపాత్రధారీ సింధోశ్చ
దేశేవరదః సుశీలః। బృహస్పతింసహితసూర్యగ్రహస్య ఉత్తరదిగ్భాగే దీర్ఘచతు
రస్రాకారమండలే చణకరాశ్యోపరి । బృహస్పతిమావాహయామి । శుక్రగ్ర
హంఆచరిష్యే ! ప్రాచ్యాందిశ భోజకటీసుజాతో భృగోస్సుతో పూర్వఋషిశ్చ
ఖ్యాతః । సపంచవర్ణశ్చరథాధిరూఢో దండాక్షమాలీజపపాత్రధారీ । శుక్ర
గ్రహం శ్వేతవర్ణంసహితసూర్యగ్రహస్య త్రికోణాకారమండలే బబ్బురాశ్యోప
రిశుక్రగ్రహమావాహయామి। శనైశ్చరగ్రహారాధనంఆచరిష్యే । చాపాస
నో గృధ్రరథః సుశీలః ప్రత్యఙ్ముఖః కాశ్యపజో ప్రతీచ। శనైశ్చరంనీలవర్ణంసహి
తసూర్యగ్రహస్య పశ్చిమదిగ్భాగే ధనురాకారమండలే తిలరాశ్యోపరి శనైశ్చరగ్ర
హమావాహయామి। రాహుగ్రహారాధనంఆచరిష్యే। సశూలచర్మేషువరప్ర
దశ్చ సౌరాష్ట్రదేశే ప్రభవశ్చ సౌరిః। యామ్యాననో నైఋత్యగః కరాళో సుశీల
ఖడ్గీ వరదశ్చ రౌద్రః । బర్బరదేశజశ్చ శూర్పాసనసింహగవనశ్చధూమ్రః । రా
హుంధూమ్రవర్ణంసహితసూర్యగ్రహస్య నైఋత్యదిగ్భాగే శూర్పాకారమం
డలే మాషరాశ్యోపరి రాహుగ్రహమావాహయామి। కేతుగ్రహారాధనం । ధ్వ
జాసనో జైమినిగోత్రజాతో ప్రభూతవేషశ్చ సుచిత్రవర్ణః । యామ్యాస్యనో వా
యువిచిత్రఖడ్గః గృధ్రాసనో ధూమ్రరథాధిరూఢః । కేతుంచిత్రవర్ణం వాయవ్య
దిగ్భాగే ధ్వజాకారమండలే కుళుత్థరాశ్యోపరి కేతుగ్రహమావాహయామి। ఇం
ద్రాదిలోకపాలకానావాహయామి। దుర్గాదిపంచదేవతామావాహయామి।
దిక్పాలమావాహనమాచరిష్యే। ఇంద్రమావాహనంచ ఐరావతగజారూఢంశ
చీపతింసాంగాయ వరుణదేవేభ్యో సహితత్వం ప్రసీదభో ఇంద్రాయ ఐరావతా
రూఢాయ వజ్రహస్తాయ శచీపతయే ఇంద్రమావాహనంనమః । అగ్నిమావా
హనంఆచరిష్యే। అగ్నింమేషంసమారూఢంజ్వాలాహస్తో స్వహాపతిః। సాంగా
య వరుణదేవేభ్యోసహిత ప్రసీదభో అగ్నయే మేషారూఢాయ జ్వాలావ హస్తా

యస్వాహాపతయే అగ్నిమావాహయామి। యమావాహనం । యమోయమ
హిషారూఢఃదండీశామాపతిస్స్వయం। సాంగాయయమాయమహిషారూఢా
య దండహస్తాయ యమాయ ఆవాహనంనమః । అథనైఋత్యంచనరారూ
ఢంపాశహస్తొరుమాపతిః । సాంగాయనైఋత్యాయ నరారూఢాయ మహా
దేవాయ ఆవాహనంనమః । వరుణమావాహనంఆచరిష్యే । వరుణంమకరా
రూఢం పాశహస్తంరుమాపతిం । సాంగాయవరుణాయ ఆవాహనంనమః।
వాయుమావాహనం । వాయువ్యంచమృగారూఢం ధ్వజహస్తాంజనాపతిం ।
సాంగాయవాయవ్య మావాహయామి । కుబేరావాహనం । సోమయాశ్చస
మారూఢంఖడ్గిచిత్రాపతిస్స్వయం । సాంగాయ కుబేరాయ ఆవాహనంనమః।
ఈశాన్యారాధనం । ఈశానంవృషభారూఢం శూలహస్తాంబికాపతిం। సాం
గాయదిక్పాలకమావాహనం। దుర్గాసింహాసనారూఢా సర్వాయుధపరిష్కృ
తా। సాంగాందుర్గామావాహయామి। క్షేత్రపాలం। క్షేత్రంచక్షేత్రపాలంచ
కుండలందండపాణినం । సాంగాయక్షేత్రపాలాయఆవాహనంనమః। వాస్తు
పురుషం। మందిరాదిగృహేతుభ్యంవాస్తుపురుషమందిరం। సాంగాయవాస్తు
పురుషాయనమః ఆవాహనంనమః । అభయంకరం। అభీష్టమతయంశీఘ్రింమన
సాచింతయన్నపి। సాంగాయఅభయంకరాయనమఃఇదమావాహనం । ఆవా
హయామిత్ర్యంబకం। గౌరీవల్లభకౌమారే త్ర్యంబకంశూలపాణినం। సాంగా
యత్ర్యంబకాయనమఃఆవాహయామి।బ్రహ్మా । బ్రహ్మాహంసనమారూఢం క
మండలూవక్షమాలినం। సాంగంబ్రహ్మాణంఆవాహయామి । విష్ణుంతార్క్ష్యం
సమారూఢంశంఖచక్రగదాధరం। సాంగంవిష్ణుమావాహయామి । వృషారూ
ఢంమహారుద్రంశూలంపాశుపతంధరం। సాంగంరుద్రమావాహయామి।ఇమాః
సర్వదేవతాఃభూదేవతాంస్థిరోభవ। వరదోభవ । ఆదిత్యాదినవగ్రహాదేవ
తాదిక్పాలదుర్గాదిదేవతాః సప్తవింశతిదేవతామావాహనం। ఆవాహితోభ
వ। సర్వాభ్యోదేవతాభ్యోనమః। ధ్యానాదిసర్వోపచారపూజాంనమః। పూజా
మాదా[illegible]మాసపాప్తిపర్యంతం తావత్వంసుస్థిరోభవ। బ్రాహ్మణేభ్యో
సర్వకలశాందత్వా॥ అథయాత్రాసాధనం॥ స్థాలీతండులపాత్రాణిప్రోక్షిణీ
దర్వీమేవచస్రువాప్రణీతపాత్రం ఆజ్యపాత్రంచయథాక్రమం । తస్యోపరిద
క్షిణేచఇధ్మబర్హిస్తద్రైశతు । అగ్నిశ్చోత్తరదిగ్భాగే స్థాల్యాదితండులపాత్రా
ణ్యాసాద్య। ప్రోక్షిణీదర్వీ।స్రువానిష్యప్రణీతా పాత్రాణ్యేతానిపాత్రాసా

థనంకృత్వా। తస్యోపరిఇధ్మస్థాప్యతదుత్తరదేశేబర్హిషమాసాద్యఇతిపాత్రా
సాదనం। ఆజ్యమాజ్యస్థాలీంస్రువంచైవ ఇధ్మాబర్హిస్తదైవచేతి। ఏకః ప్రకారః।
ప్రాదేశదర్భానాదాయతదచ్ఛిద్రద్వౌపవిత్రౌస్థాప్య। పాత్రాణిప్రోక్ష్య। త
త్పరితోప్రణీతాపాత్రమాదాయసపవిత్రగ్రంధిక్షిప్త్వా। అథతాన్నిక్షిప్య। జ
లేనాపూర్య। అస్మిన్ పురాణతంత్రే బ్రహ్మాణందత్వా। వృణేఆచరిష్యే। ఇతిబృ
హస్పతయే బ్రహ్మాణంయజ్ఞంబృహస్పతయే బ్రహ్మబ్రహ్మాణంకర్మసాధయ। క్రి
యమాణతంత్రోక్తకర్మణి బ్రహ్మత్వందత్వా। ద్వౌదర్భౌపూర్ణపాత్రేనిధా
యఆదిత్యాదినవగ్రహదేవతా తంత్రోక్తప్రకారేణప్రోక్ష్యామి। చతుర్ముష్టి
తండులాన్ గృహీత్వా। తత్పాత్రేఅంతర్ధాయచతుర్వారంప్రోక్ష్యామి। తేపవి
త్రేఆజ్యపాత్రేనిధాయపర్యగ్నికరణంకృత్వాస్థాల్యాదిద్రవ్యశుధ్యర్థం। శుచౌ
ప్రజ్వాల్యహోమద్రవ్యాణిప్రోక్ష్య అగ్నౌత్రిఃపరిమార్జయేత్। ఇతిపర్యగ్నికర
ణం। తత్ వహ్నౌనిక్షిప్యఘృతపాత్రంనిలిత్వాఅగ్నేః పశ్చిమదిగ్భాగేబర్హిషిఆ
జ్యంనిధాయసమాదాయదర్వీస్రువౌదక్షిణహస్తే దర్భాంగుళ్యర్వాగ్నౌప్రతిత
ప్య। తద్దర్వీంమూలంజగ్రాహకుశహస్తోస్పర్శయిత్వాపునస్త్రిర్వారంప్రోక్ష్యేది
తి। తతుకుశాఘృతపాత్రంవహ్నౌప్రహృత్యఅథపహ్నౌ ప్రజ్వాల్యఅగ్నిమలం
కృత్వా। ఇధ్మాభిసార్య। అథఇధ్మప్రోక్ష్య త్రీణి ఇధ్మానివహ్నౌప్రజ్వాల్య। త
త్కర్మసఫలంకురుయాంతుప్రియంతాంపావకోనలః। ఇతిఇధ్మనిక్షిప్య। అస్మి
న్పురాణోక్తనవగ్రహతంత్రే ఇధ్మప్రక్షేపణసుహుతమస్తు। వాయవ్యా
దిఆగ్నేయపర్యంతంనైఋత్యాది ఈశాన్యపర్యంతం ఆజ్యధారాంహుత్వా।
ఇతితంత్రోక్తప్రకారసమాప్తిః॥ అథనవగ్రహహోమః॥ సమిధః॥ అర్కపలా
శఖదిరాఃఅపామార్గస్తథైవచ। అశ్వత్థోదుంబరంచైవశమీదూర్వాకుశాఃక్ర
మాత్। ఇతిసమిధనిర్ణయః। అథనవగ్రహహోమంఆచరిష్యే। పద్మాసనోప
ద్మకరోద్విబాహుఃపద్మద్యుతిఃసప్తతురంగవాహః। దివాకరోలోకగురుఃకిరీటి
మయిప్రసాదంవిదధాతుదేవః। ఆదిత్యాయనమః। ఆదిత్యమాయనమః। చం
ద్రం। శ్వేతాంబరోశ్వేతవిభూషణశ్చశ్వేతద్యుతిఃదండధరోద్విబాహుః। చం
ద్రోమమాత్మావరదః కిరీటిశ్రేయాంసినిత్యంవిదధాతుదేవః। చంద్రం। కు
జం। రక్తాంబరోరక్తవపుఃకిరీటీచతుర్భుజోమేషగృహోగదాభృత్। గదాధరో
శక్తిధరశ్చశూలీసదామమాస్యాత్వరదఃప్రశాంతః। అంగారకాయనమః అం
గారకం। బుధం॥ పీతాంబరోపీనవపుఃకిరీటీచతుర్భుజోదండధరశ్చదేవః। శ్రే

యాంసిదత్వాపరితఃసుధర్మఃసింహాధిరూఢోవరదోబుధశ్చ । గురుః॥ పీతాంబరోపీతవపుఃకిరీటీచతుర్భుజోదేవగురుఃసుశాంతః। తథాపిదండంచకమండులంచసదావతాత్త్వంవరదోస్తుమహ్యం। గురు। శుక్రం। శ్వేతాంబరోశ్వేతవపుఃకిరీటీచతుర్భుజోదైత్యగురుఃసుశాంతః । తపశ్చదండంచకమండులంచజపంచవిభ్రిద్వరదోస్తుమహ్యం। శుక్రాయశుక్రం। శనిం । కృష్ణాంబరంకృష్ణవపుఃకిరీటీగృధ్రిస్థితఃశంఖకరోధనుష్మాన్। చతుర్భుజోసూర్యసుతఃసుశాంతఃసదాస్తుమహ్యంవరదోగదాభృత్॥ శనిమా । నీలాంబరోనీలవపుఃకిరీటీఖడ్గీచధస్వ్రప్రకటీకృతాంగః । ప్రాకారమాలంకృతపూర్వగేహారాహూ సదామేకుశలంతనోతు॥ కేతుః । చిత్రాంబరఃచిత్రవపుఃవిధుంతుదఃచిత్రభ్రిమఃఅతసీపుష్పకాంతిః। ప్రశంసతోమేఅర్ధవపుశ్చక్రూరః కేతుస్సదామాంకుశలంతనోతు॥ కేత వేన కేతుం। ఇతినవగ్రహహోమః॥ పూర్వవత్ శ్లోకేనఅష్టదిక్పాలకహోమః । దుర్గాగణాధిపక్షేత్రపాలవారస్తోష్పతిఅభయంకర శ్రీబ్రహ్మవిష్ణుమహేశ్వర ఏతాఃసప్తవింశతిదేవతాహోమః। పూర్వశ్లోకవత్ । పురాణతంత్రోక్తప్రకారేణనవగ్రహహోమఃసమాప్తః॥

(౭) తా॥ గ్రహారాధనము॥ అగ్నిప్రతిష్ఠాపనమును చేసినపిమ్మట మరలప్రాణాయామసంకల్పములను జేసి "యజమానస్యధర్మపత్న్యాః,, అనునది మొదలుకొని "నవగ్రహహోమస్సమాప్తః,, అనువఱకును చెప్పబడిన మంత్రములచేత భూప్రార్థనమొదలుకొని నవగ్రహహోమాంతమువఱకును చెప్పబడినకర్మములను చేయవలయును.

—— * అథస్విష్టకృద్ధోమః. * ——

(౮) తంత్రమధ్యేక్రియామధ్యేవీతిహోత్రహుతాశన । త్వమస్వనరదోదేవశేషేణాహుతికీర్తయ। అగ్నయేనమః । సర్వకామసమృధ్యర్థంసర్వాభీష్టప్రదాయక। క్రియాతంత్రసమృధ్యర్థంశేషేణాహుతికీర్తయ । ఇధ్మరజ్జుగ్రంథింవిసృజ్య। ఆజ్యాహుతేనఅగ్న్యాహుత్వామధ్యే మంత్రతంత్రలోపదోష పరిహారార్థంవిశేషాహుతింఆచరిష్యే। అనేనహోమేనసంపూర్ణతుష్ట్యర్థంసర్వదేవతాప్రార్థయేద్యగ్నిపురుషోసర్వసంపత్ప్రిదేహిమే। వేదీపూర్ణహోమం ఆచరిష్యే। పృథివ్యాదిషుభూతానితుష్ట్యర్థంపావకోనలః। వేదీపూర్ణేనహోమేనదత్తమాజ్యంసమర్పయ। ఇతిస్విష్టకృద్ధోమః॥

(౮) తా॥ స్విష్టకృద్ధోమము॥ అట్లునవగ్రహహోమమును చేసినపి

మ్మాట "తంత్రమధ్యేక్రియామధ్యే,, అనునదిమొదలుకొని "దత్తమాజ్యంసమ ర్పయ,, అనువఱకును చెప్పబడిన మంత్రములచేత స్విష్టకృద్ధోమమును జేయ వలయును.

——* అథపూర్ణాహుతిః. *——

(౯) స్మరతవాయుమిత్రంసప్తజిహ్వద్విశిష్టంద్విపదతుమస్వదేవంహోమ మరమ్యంజనంచ। ఘృతసహితసుపాత్రంశక్తిమన్నంస్రుచాచమమతు సకలమభీ ష్టంచింతమేహంసదాహం। సర్వపూర్ణాహుతించైవహోమాంతేచప్రతిష్ఠి తం। ఆయుస్తేజస్కరంవిద్యాప్రీయతాంఅస్మిన్ తంత్రోక్త నవగ్రహహోమే పూర్ణాహుతిసుహుత్మస్తు। ఆజ్యపాత్రముత్తరతోనిధాయప్రణీతాపా త్రపురతఃస్థిత్వాశుభంశుభం॥ శోభనం ॥ పూర్ణపూర్ణసుపూర్ణశ్చపూర్ణగం ధాక్షతైస్సహ। ప్రణీతాపాత్రమాదాయఅక్షతాన్ శిరసిధారయేత్ । అథప రిస్తరణాన్ఉత్తరాదిదక్షిణతోవిసృజేత్ । బ్రహ్మాణఃదక్షిణాందత్వాశ్రీయజ్ఞే శ్వరఃప్రీయతాంప్రీతోభవతు । యజ్ఞేశ్వరాయఉదీచ్యాంగపూజాంఆచరిష్యే। యజ్ఞేశ్వరాయధ్యానావాహనాదిషోడశోపచారపూజాంనమః। అథప్రదక్షిణన మస్కారం । నమస్తేయజ్ఞభోక్త్రేశనమస్తేహవ్యవాహన । నమస్తేవీతిహోత్రాయసప్తజింహ్వయతేనమః। గోవిందపుండరీకాక్షయజ్ఞేశాచ్యుతమాధవ । రామకృష్ణహృషీకేశనారాయణనమోస్తుతే। స్థాణుఃశంభుఃశివఃశూలీశర్వఈ శానశంకరః। పినాకీచంద్రచూడశ్చసదాశివనమోస్తుతే ॥ బలిదానం॥ భోఇం ద్రఅత్రాగచ్ఛయజమానస్య। ఏవంప్రకారేణఅష్టదిక్బలిందత్వా । ఇతిపురాణ తంత్రోక్తప్రకారేణనవగ్రహహోమఃసమాప్తః॥.

(౯) తా॥ పూర్ణాహుతి॥ స్విష్టకృద్ధోమమును జేసినపిమ్మట "స్మరత వాయుమిత్రమ్,, అనునదిమొదలుకొని "ఏవంప్రకారేణ అష్టదిక్బలిందత్వా,, అనువఱకును చెప్పబడిన మంత్రములచేత పూర్ణాహుతిని జేయవలయును.

——* గర్భాధానాంగహోమః. *——

(౧౦) ఏవంగుణేత్యాదిశుభతిథౌమమకాంతాయాః ప్రథమగర్భాదిస ర్వగర్భసిద్ధ్యర్థంగర్భాధానహోమంఆచరిష్యే। నవనూర్పేణతండులమాదా య చేతసమిధఃనిధాయఉదకేనప్రోక్ష్య। అగ్నౌపరిస్తీర్య । దర్భద్వయంప్రజ్వా ల్య। లాజాంప్రదక్షిణీకృత్వా । తత్కుశౌవిసృజ్యఇతిధూమింజలంతథాఅగ్నిం వాయురాకాశమేవచ। భూతాత్మకందేహీపుత్రందేహీమేతుహుతాశన । ర

సంసృష్ట్వాసుమేధోస్త్రీషుమశుక్లస్తథైవచ। ఆత్మానంసంభవందేహిపుత్రంజేహిదివాకర। మిథునంగర్భసంజాతందశమాసాన్ ప్రసూతికాన్ । సుగుణంధార్మికందేహియజ్ఞోవంతంక్రియాయుతం। ప్రతాపవాన్ దేహిపుత్రంకీర్తివంతంచ దేహిమే। ఆత్మానమాత్మసంభూతోరూపవాన్ రూపసంభవః । తేతాహంతే పరమంపుత్రం దేహిమేసర్వదేవతాః। పంచశ్లోకేనఅగ్నౌలాజాన్ సమాప్య। ఇతిపురాణతంత్రోక్తప్రకారేణహోమః॥

(౧౦) తా॥ గర్భాధానాంగహోమము॥ పూర్ణాహుతినిచేసినపిదప "ఏవంగుణేత్యాదిశుభతిథౌ,, అనునదిమొదలుకొని "పంచశ్లోకేనఅగ్నౌలాజాన్ సమాప్య,, అనువఱకును చెప్పబడిన మంత్రములచేత గర్భాధానాంగహోమమును జేయవలయును.

——* పునస్సంధానమ్. *——

(౧౧) ఏవంగుణేత్యాదిశుభతిథౌ ఔపాసనలౌకిక ప్రాయశ్చిత్తార్థం తంత్రోక్తప్రకారేణ పునఃసంధానంఆచరిష్యే । పాత్రేణత్రిఃతండులాన్ హుత్వా। సమిధైకనిధాయ। జలేనప్రోక్ష్య। అగ్నిమలంకృత్య। పరితస్తరణదర్భాన్ విసృజ్య। హారిద్రాతండులాన్ ప్రదక్షిణీకృత్వా। ఇతిప్రయోగః॥ వనస్పతేమహాదేవరూపదివ్యహుతాశన। తుష్టస్సువరదోదేవమయిసత్యంసమర్పయ॥ ఇతిశ్లోకః॥ సప్తసమిధోఃహుత్వా। కామంఅగ్నిశ్చసంభూతసర్వక్రతుషుసంస్థితః। దేవతామాజ్యమాహారమతఃశాంతింప్రయచ్ఛమే । ఏభిఃశ్లోకైఃసప్తవారమాజ్యం హుత్వాసర్వప్రాణిషుమాహారంవారిణాతండులేనహి । గృహ్ణీష్వామిమయాదత్తంసంగ్రహణహుతాశన। ఏతైఃశ్లోకైఃసపరివారహరిద్రాతండులంసమర్పయేత్। ఇతిపునఃసంధానహోమఃసమాప్తిః ॥ ఏవంగుణేత్యాదిశుభతిథౌ ఔపాసనలోపప్రాయశ్చిత్తార్థంయథాసంసవకృచ్ఛ్రాచరణంఆచరిష్యే । కమలాసనశ్చసంభూతోసర్వక్రతుషుసంస్థితః। దేవానామాజ్యమాహారో అతశ్శాంతింప్రయచ్ఛమే॥ ఇత్యాజ్యకృచ్ఛ్రదానం । హిరణ్యగర్భగర్భస్థంహేమబీజంవిభావసో। అనంతపుణ్యఫలదమతశ్శాంతింప్రయచ్ఛమే॥ ఇతిహిరణ్యకృచ్ఛ్రదానం॥ ధన్యంకరోషిదాతారంఇహలోకేపరత్రచ। తస్మైద్రవ్యప్రదానేనఅతశ్శాంతింప్రయచ్ఛమే । ఇతిధాన్యకృచ్ఛ్రదానం । ఇతికృచ్ఛ్రత్రయంచకృత్వా। ఔపాసనయోగ్యతాఫలసిద్ధిరస్త్వితిభవంతోబ్రువంతు । యోగ్యతాఫలసిద్ధిరస్తు। ఏవంగుణేత్యాదిశుభతిథౌ అస్మాకంచతుర్విధఫలపురుషార్థసిద్ధ్యర్థంఔ

పాసనంఆచరిష్యే। పునఃసంధానం॥ శేషంతండులాజ్యసమిద్భక్ష్యంసాధాయ। ఆజ్యమభిఘార్య। పర్యగ్నికరణం। అగ్నింప్రోక్ష్య। సమిధసహితముష్టితండులా న్నిక్షిప్య। తత్రతండులేద్వాభాగంకృత్వాఏకభాగంగృహీత్వావీతిహోత్రా యనమః। విధాత్రేనమః। ఇత్యాహుతిద్వయంఅగ్నౌనిక్షిపేత్। అథమార్తాం డాయనమః। విధాత్రేనమః। ఇత్యాహుతిద్వయంనిక్షిపేత్। సంసర్గోపసస్ప తయేనమః॥

(౧౧) తా॥ పునస్సంధానము॥ అట్లుగర్భాధానాంగహోమమును సమాప్తినిబొందించినపిమ్మట "ఏవంగుణేత్యాదిశుభతిథౌ,, అననది మొదలు కొని "హరిద్రాతండులంసమర్పయేత్,, అనువఱకును చెప్పబడిన మంత్రముల చేత ఆజ్యహోమమునుమొదలుగాగల కర్మములను భక్తితో జేయవలయును. పిమ్మట "ఏవంగుణేత్యాదిశుభతిథౌ ఔపాసనలోపప్రాయశ్చిత్తార్థమ్,, అ ననదిమొదలుకొని "సంసర్గోవనస్పతయేనమః,, అనువఱకును చెప్పబడిన మం త్రములచేత ఔపాసనాంగలోపప్రాయశ్చిత్తమును చేయవలయును.

——* అథఅగ్న్యుపస్థానం. *——

(౧౨) సిద్ధిందేహియశోదేహితేజస్వీచహుతాశన। ఆయుస్తేజోబ లందేహినమస్తేహవ్యవాహన। ఇత్యగ్నిమభివాద్య। గోత్రాభివాదనం। మేధా ధారణాం। భూతింభూతికరీపవిత్రజననీపాపంచవిధ్వంసినీచిత్తానందకరీయశ స్సుఖకరీసర్వార్థసంపత్కరీ। రక్షోభూతపిశాచరాక్షస మహాక్షోభైకమం త్రాశినీతేజోరాజ్యవిశేషపాపహారిణీ భూతీఃసదాధార్యతాం। ఇతిమేధావ ధారణమ్॥

(౧౨) తా॥ అగ్న్యుపస్థానము॥ అట్లుపునస్సంధానమను కర్మమును చేసినపిమ్మట „స్థితిందేహియశోదేహి...హవ్యవాహన,, అనుమంత్రముచే త, అగ్నిదేవునకు నమస్కారమునుజేసి „భూతింభూతకరీపవిత్రజననీ,, అను నదిమొదలుకొని „సదాధార్యతాం,, అనువఱకును చెప్పబడిన మంత్రముచే త గోత్రాభివాదనమేధాధారణములను జేయవలయును.

——* అథసమిథారోపణం. *——

(౧౩) సమిధేనస్థలేహ్యగ్నిఃఆగచ్ఛమమసన్నిధిం। జ్వాలాయజ్వాల రూపాయతిష్ఠతిష్ఠహుతాశన। ఇతిశ్లోకేనసమిధంతాప్య। ఆధారయజ్ఞపు రుషాయనమః। ఉదీచ్యాంపూజాంకృత్వా। గచ్ఛగచ్ఛమహాదేవగచ్ఛగచ్ఛహు

తాశన। ఇతిశ్లోకేనఅగ్నింవిసృజేత్। ఇతిపురాణతంత్రోక్తప్రకారేణఔపాసనోపస్థానసమాప్తిః॥

(౧౩) తా॥ సమిధారోపణము॥ అట్లుచేసినపిమ్మట ,,సమిధేనస్థతే హ్యగ్నిః,, అనునదిమొదలుకొని ,,గచ్ఛగచ్ఛహుతాశన,, అనుమంత్రములచేత సమిధారోపణమును, అగ్న్యుపస్థానమును జేయవలయును.

——— ✽ అథఫలప్రదానమ్. ✽ ———

(౧౪) అథగర్భాధానస్యపంచఫలపూజాంకృత్వా। సఫలతాంబూలలడ్డుకపుష్పమాలికాసహగర్భంధారయేత్। తతఃసువర్ణఫలదర్భాన్గృహీత్వా। మూర్ధ్నిస్పృశేత్। పూర్వోక్తపంచశ్లోకాన్పఠిత్వా। గర్భాధానముహూర్తఃసుముహూర్తమస్తు। అథఫలతాంబూలదానం। తత్ లక్ష్మీనారాయణప్రీత్యర్థంసర్వేషాం మహాజనానాంగంధాదిసకలారాధనేనమః। ఫలంమనోరథఫలంఫలద్రాదిసదాన్నృణాంపుత్రలాభాభివృధ్యర్థమతః శాంతింప్రయచ్ఛమే। తాంబూలదానంనమః। తాంబూలస్వీకరంభద్రంబ్రహ్మవిష్ణుశివాత్మకం। తస్మాదస్యప్రదానేనఅతఃశాంతింప్రయచ్ఛమే। ఇదంఫలతాంబూలదానేనసంతానగోపాలకృష్ణఃపుత్రంకామయమానస్యప్రీయతాంప్రీతోవరదోభవతు। తతఃబ్రాహ్మణఆశీర్వాదః। పూర్వవత్ సభాజనస్య। నూతనవస్త్రాభరణఅలంకరణందత్వా। ఇతిపురాణతంత్రోక్తనవగ్రహపునః సంధానఔపాసన విధి సమాప్తిః॥

(౧౪) తా॥ ఫలప్రదానము॥ అట్లుఅగ్న్యుపస్థానమునుచేసినపిమ్మట ,,అథగర్భాధానస్యపంచఫలపూజాంకృత్వా,, అనునదిమొదలుకొని ,,ప్రీతో వరదోభవతు,, అనువఱకునుచెప్పబడినమంత్రములచేత ఫలదాన తాంబూలదానములనుచేయవలయును. మఱియును, బ్రాహ్మణాశీర్వాదము, సభాజన పూజనుచేయవలయును. మఱియును, నూతన వస్త్రాభరణాలంకరణముల నివ్వవలయును. ఇట్లనిపురాణతంత్రోక్త నవగ్రహపూజాదికము సమాప్తము.

——— ✽ అథపుంసవనమ్. ✽ ———

(౧౫) గర్భప్రభృతిమాసానితృతీయంగర్భిణీస్త్రియః। చతుర్థేష్టమేవాపిస్త్రీణాంపుంసవనోచ్యతే॥ తత్ సమదినేకర్తవ్యమితి। మంగళస్నానానంతరంభూషణవస్త్రాద్యలంకృత్వా। పురాణోక్తప్రకారేణ పుణ్యాహవాచనం కృత్వా ఏవంగుణేత్యాదిశుభతిథౌ మమధర్మపత్న్యాః గర్భస్థపిండశుద్ధ్యర్థం

పుంసవనంఆచరిష్యే। హరిద్రామయసూత్రాణిసప్తవింశతితంతుభిః। బధ్నీయాద్గర్భశుద్ధ్యర్థంతత్పిండాయుష్యవర్ధనం। ఇతిశ్లోకేనసూత్రంబధ్వా। ఔపాసనాగ్నింప్రజ్వాల్య। గోధూమతండులాజ్యేన గుడపయసాసహమిశ్రయిత్వా। అథహోమః। ప్రథమోవరుణఃసూర్యఃద్వితీయోశక్తిచంద్రమాః। కుమారంతంసుతస్యైవతృతీయోశివసంజ్ఞకం। బుధోగణపతిర్బ్రహ్మచతుర్థేమాసిసంయుతం। పంచమేగురురీశానఃషష్ఠేగౌరభృగోసుతః। వరదోసౌరిమిత్యుక్తసప్తమేమాసిసంజ్ఞకం। అష్టమేభైరవోరాహుర్నవమ్యాశ్చివశక్తయః। పృథక్పృథక్ద్వంద్వనామసపూర్వోక్త। ద్రవ్యమగ్నౌసమాపయేత్। తతఃపరంపూర్ణాహుతిః। హోమశేషండభౌదంపతిప్రాశయేత్। ఇతిపురాణతంత్రోక్తపుంసవనంసమాప్తిః॥

(౧౫) తా॥ పుంసవనము "గర్భప్రభృతిమాసాని...పుంసఃనోచ్యతే" గర్భధారణకాలము మొదలుకొనిమూడవమాసమునందైనను, నాల్గవమాసమునందైనను, ఆఱవమాసమునందైనను, పుంసవనమును జేయవలయును. మఱియునామాసములయందుసమదినమునందు చేయవలయును. అట్టినియమితదినమునందుదంపతులుమంగళస్నానమును చేసినపిమ్మటభూషణవస్త్రాదులనలంకరించుకొని పురాణోక్తప్రకారముచేత పుణ్యాహవాచనమును చేసి "ఏవంగుణేత్యాదిశుభతిథౌ" అనునది మొదలుకొని "పుంసవనంఆచరిష్యే" అనువఱకును చెప్పబడిన విధముగ సంకల్పమును జేయవలయును. అనంతరమందు "హరిద్రామయసూత్రాణి...డాయుష్యవర్ధనమ్" అనుమంత్రముచేత సూత్రమునుబంధించి యౌపాసనాగ్నినిప్రజ్వలింపజేయవలయును. పిమ్మట "ప్రథమోవరుణస్సూర్యః" అనునదిమొదలుకొని "ద్రవ్యమగ్నౌసమాపయేత్" అనువఱకును చెప్పబడినమంత్రములచేత హోమమును జేయవలయును. పిమ్మటపూర్ణాహుతిని జేసి హోమశేషమును దంపతులిరువురునుభుజింపవలయును. ఇట్లు పురాణతంత్రోక్తమైన పుంసవనవిధి సమాప్తమును బొందెను.

——✻ అథసీమంతం. ✻——

(౧౬) తత్పరదినేతంత్రోక్తప్రకారేణసీమంతవిధిరుచ్యతే। ఏవంగుణేత్యాదిశుభతిథౌమమధర్మపత్న్యాఃగర్భస్థితాపిండస్యజ్ఞానోదయాయుష్యాభివృద్ధ్యర్థంపూర్వోక్తప్రకారేణపుణ్యాహమాచరిష్యే। ఇతిసంకల్ప్య। పూర్వదినేపుంసవనశేషమగ్నౌప్రజ్వాల్య। ఔపాసనంకృత్వా। సభార్చనంకుర్యాత్।

ఏవంగుణేత్యాదిశుభతిథౌ మమధర్మపత్న్యాః గర్భాభివృద్ధ్యర్థం స్త్రీణాంగ ర్భాంతపర్యంతంపిండస్యసురూపసుగుణసుపుణ్యాభివృద్ధ్యర్థం శ్రీసంతానగో పాలకృష్ణప్రీత్యర్థంసీమంతాంగఫలతాంబూలదానం ఆచరిష్యే। అథప్రాఙ్ము ఖస్త్రీణాంప్రత్యఙ్ముఖతత్పతిహస్తే వామనాసాపుటే సూక్ష్మవస్త్రాంతరే ఔ దుంబరరసంప్రాశ్యమితి। నవవస్త్రాద్యలంకృత్వా ఆశీర్వాదపూర్వోక్తనీరాం జనం॥ ఇతిపురాణతంత్రోక్తప్రకారేణసీమంతసమాప్తిః॥

(౧౬) తా॥ సీమంతము॥ పుంసవనమును జేసిన పరదినమునందు సీ మంతమునుజేయవలయును. ,,ఏవంగుణేత్యాదిశుభతిథౌ,, అనునది మొదలు కొని ,,పుణ్యాహమాచరిష్యే,, అనువఱకును చెప్పబడినవిధముగ సంకల్పము నుజేసి పూర్వదినమునందలి పుంసవనశేషాగ్నిని ప్రజ్వలింపజేసి యౌపాసన మును చేసి సభార్చనమునుచేయవలయును. పిమ్మట సభార్చనమును చేయవల యును. పిమ్మటసంకల్పమునుజేసి ,,మమధర్మపత్న్యాః,, అనునదిమొదలుకొ ని చెప్పబడినవిధముగ ఫలతాంబూలదానాదికమును జేయవలయును. ఇట్లని పురాణతంత్రోక్తసీమంతవిధానను ముగిసెను.

—— ❋ అథజాతకర్మవిధిః. ❋ ——

(౧౭) అస్యకుమారస్యగర్భాంబుపానజనితసకలదోషనివృత్త్యర్థంజాత కర్మాచరిష్యే। స్వర్ణరజతకాంస్యపాత్రేమధుఘృతశర్కరామిశ్రితాన్యా సిచ్యప్రవాళమౌక్తికైఃసువర్ణేనాలోడ్య। కుమారాయకుమారోయంజాతాం జాతాయవర్చనా । ఆయుష్మంతంయశస్వంతం తేజస్వీమధుప్రాశనం । ఏవం శ్లోకేనశిశోఃసువర్ణేనమధుత్రివారంప్రాశయేత్ । ప్రథమప్రాశ్యామి । ద్వితీ యంప్రాశ్య। తృతీయంప్రాశ్య। జాతకర్మముహూర్తస్సుముహూర్తమస్తు।జా తకర్మసమాప్తిః॥

(౧౭) తా॥ జాతకర్మవిధి॥ ,,అస్యకుమారస్య...కర్మాచరిష్యే,, అ నిసంకల్పమునుచేసి మధుఘృతశర్కరామిశ్రితములయిన స్వర్ణరజతకాంస్య పాత్రములనుదీసికొనివచ్చి ప్రవాళమౌక్తిక సువర్ణములచేత నాలోడనముచే సి ,,కుమారాయకుమారోయమ్,, అనునదిమొదలుకొని ,,తేజస్వీమధుప్రా శనమ్,, అనువఱకును చెప్పబడినమంత్రముచేత శిశువునకు మూడుపర్యాయ ములు సువర్ణముచేత మధుప్రాశనను చేయవలయును. ఇట్లనిజాతకర్మవిధా నము సమాప్తము.

అథనామకరణప్రయోగః

(౧౮) కృష్ణోనంతోఽచ్యుతశ్చవైకుంఠోథజనార్దనః । యోగీశః పుండరీకాక్షోవాసుదేవ స్తథాహరిః । లక్ష్మీశ్రీః కమలాభద్రాసీతాసత్యాచరుక్మిణీ । మాధవీచంద్రికాభూమిః తులసీజాహ్నవీతథా । ఏతానిస్త్రీషునామానిమార్గశీర్షాద్యనుక్రమాత్ । ఇతిస్త్రీణాంనామానిఅవకహడచక్రప్రకారేణనక్షత్రనామ లేఖయేత్ । తండులరాశ్యోపరిహారిద్రమూలైశ్చ । నామత్రయంలిఖ్య । అస్యకుమారస్యవ్యవహారనామయోగ్యతాసిద్ధ్యర్థం నామకరణమాచరిష్యే । మాసనామనక్షత్రనామనిజనామదేవతాభ్యోనమః । తతః ధ్యానావాహనాదిషోడశోపచారపూజాంఆచరేత్ । తతఃసభానుజ్ఞయానామత్రయవాచనంకుర్యాత్ । తద్యథా । ప్రథమంమాసనామానిద్వితీయంఋక్షనామచ । వ్యవహారస్యనామాని క్రమేణతస్యఉచ్చరేత్ । ఏవంప్రకారేణవాచ్యమితి । మాసనామనక్షత్రనామనిజనామముహూర్తసుముహూర్తమస్తు । మాతాపిత్రోః శిశోశ్చఆయుష్యాభివృద్ధిరస్తు । అథాశీర్వాదః । ప్రజాపతిఃప్రజామాయువర్షశతందదాతు । ఇతిపురాణతంత్రోక్తప్రకారేణనామకరణప్రయోగః ॥

(౧౮) తా॥ నామకరణప్రయోగము॥ సంకల్పానంతరమందు "కృష్ణోనంతోఽచ్యుతశ్చ" అనునది మొదలుకొని "నక్షత్రనామలేఖయేత్" అనువఱకును చెప్పబడినప్రకారముగా, మంత్రములనుచ్ఛరించుచు తండులరాశియందు నామత్రయమును లిఖింపవలయును. పిమ్మట "అస్యకుమారస్య...కరణమాచరిష్యే" అనిసంకల్పమును చేసి "మాసనామనక్షత్రనామ ... ఆయుష్యాభివృద్ధిరస్తు" అనువఱకును చెప్పబడినవిధముగ నామకరణమును చేయవలయును. పిమ్మటనాశీర్వాదము మొదలగువానిని చేయవలయును. ఇట్లని పురాణతంత్రోక్తనామకరణప్రయోగము సమాప్తము.

అథఅన్నప్రాశనమ్.

(౧౯) షష్ఠాష్టద్వాదశేమాసేఅన్నప్రాశనకంతథా । ఆయురారోగ్యసిద్ధ్యర్థంపుష్టిదంకాంతివర్ధనం । ఇతిపుణ్యాహవాచనే అస్యకుమారస్యఆయురారోగ్యసిద్ధ్యర్థంపుష్టికాంతిద్వారాశ్రీనగరేశ్వరప్రీత్యర్థం । అన్నప్రాశనంఆచరిష్యే । సువర్ణ పాత్రేరజతపాత్రేవా । పంచవిధపరమాన్నం । పంచవిధభక్ష్యం వా । క్షీరఘృతమధుశర్కరాద్యాహారాన్నిక్షిప్య । దేవతాసమీపేఅన్నపూజాంకుర్యాత్ । ఆదాయ । దక్షిణానవాంబరేణదధ్యాజ్యమృత పూరితరత్నపూ

త్రంధ్యానావాహనాదిషోడశోపచారపూజాంకృత్వాతతఃపరమాన్నంభక్షయే త్। అన్నప్రాశనముహూర్తస్సుముహూర్తమస్తు।ఆశీర్వాదపూర్వకనీరాజనః। అన్నప్రాశనప్రయోగసమాప్తిః॥

(౧౯) తా॥ అన్నప్రాశనము॥ "షష్ఠాష్టద్వాదశేమాసే...కాంతివర్ధనమ్,, ఆయురారోగ్యసిద్ధికొరకుపుష్టినిగలుగజేయునట్టిదియును, కాంతినిగలుగజేయునట్టిదియును, అయినయన్నప్రాశనమును షష్ఠాష్టద్వాదశమాసములయందుచేయవలయునను శాస్త్రోక్తప్రకారముగషష్ఠాష్టద్వాదశమాంసములలోనిష్టమగుమాసమునందన్నప్రాశనమును జేయావలయును. అట్లుతనకిష్టమైనమాసమునందలి శుభదినమునందు విఘ్నేశ్వరపూజమొదలుకొని పుణ్యాహవాచనమువఱకును చేయదగినకర్మములను చేయవలయును. అనంతరమందు "అస్యకుమారస్య...ప్రాశనంఆచరిష్యే,, అనిసంకల్పమును జేసి బంగారుగిన్నెయందైనను, వెండిగిన్నెయందైనను, పంచవిధపరమాన్నమునైనను, పంచవిధభక్ష్యములనైనను, క్షీరఘృతమధుశర్కరాద్యాహారములనైనను, పెట్టి దేవతాసమిపమునందన్నపూజనుచేయవలయును. అట్లుషోడశోపచారపూజను జేసిపిమ్మటబాలునిచేత పరమాన్నమునుభుజింపజేయవలయును. పిమ్మటనాశీర్వాదనీరాజనములను జేయవలయును. ఇట్లనిపురాణతంత్రోక్తమైన యన్నప్రాసనప్రయోగముముగిసెను.

——* అథకర్ణవేధప్రారంభః. *——

(౨౦) శుభేదినేశుభేయుక్తేచంద్రతారాబలాన్వితే। యోగ్యమాసేశుభంవిద్యాత్కర్ణవేధస్యఉచ్యతే।ఇతికర్ణవేధాంగగణపతిపూజాంఆచరిష్యే గణపతయేనమః ధ్యానావాహనాదిషోడశోపచారపూజాం కృత్వాతతఃపరం। కర్ణవేధాంకుర్యాత్। ఇతిపురాణతంత్రోక్తప్రకారేణకర్ణవేధఃసమాప్తిః॥

(౨౧) తా॥ కర్ణవేధప్రారంభము॥ "శుభేదినేశుభే...వేధస్యఉచ్యతే,, మంగళకరములగుతిథివారనక్షత్రములుగలకాలమునందు తారాబలచంద్రబలములను చక్కగచూచుకొని యోగ్యమగు మాసమునందు కర్ణవేధనుచేయవలయును. అనుప్రమాణానుసారముగ శుభదినమునందు కర్ణవేధను చేయుటకు నిశ్చయింపవలయును. పిమ్మటవిఘ్నేశ్వరపూజనుచేసి కర్ణవేధనుచేయవలయును. ఇట్లని పురాణతంత్రోక్తమైన కర్ణవేదప్రయోగము ముగిసెను.

——* అథఅక్షరారంభః. *——

(౨౧) శుభలగ్నేశుభేఋక్షేచంద్రతారాబలాన్వితే। శ్రద్ధామేధాతథాప్రజ్ఞావిద్యాసుజ్ఞానసిద్ధయే। తత్ప్రియుక్తగణాధ్యక్షంశారదాంవనమాలికాం। పూజయేద్భక్తియుక్త్యాచలిఖితంగురురాజ్ఞయా। విద్యారంభమితప్రోక్తంఆయుర్వర్చోబలంతథా॥ ఇతిఅక్షరారంభసమాప్తిః॥

(౨౧) తా॥ అక్షరారంభము॥ ‘‘శుభలగ్నేశుభే ... జ్ఞానసిద్ధయే,, తారాబలచంద్రబలముతోగూడినదియును, మంగళకరములగు తిథివారనక్షత్రములతోగూడుకొనినదియునునగు దినమునందు శ్రద్ధ, మేధ, ప్రజ్ఞ, విద్య, సుజ్ఞానము, అనునవివృద్ధియగుటకొఱకు నక్షరాభ్యాసమును చేయవలయును: మఱియును, ‘‘తత్ప్రియుక్తగణాధ్యక్ష... ఆయుర్వర్చోబలంతథా,, అట్టిశుభదినమునందు విఘ్నేశ్వరపూజను, శారదాపూజను, చేసిన పిమ్మట, ఆయుర్వర్చోజ్ఞానాదులభివృద్ధినొందుటకు దగిన యక్షరాభ్యాసమును చేయవలయును. ఇట్లనియక్షరాభ్యాసప్రయోగము ముగిసెను.

——* అథచౌలప్రారంభః. *——

(౨౨) తదంగపుణ్యాహవాచనంనాందీ। యజమానకుమారస్యచౌలహోమంకర్తుంస్థలశుద్ధ్యర్థం తంత్రోక్తప్రకారేణ అగ్నిప్రతిష్ఠాపనం ఆచరిష్యే। అగ్నిమూర్తిధ్యానంకృత్వా, యజమానకుమారస్యజననాదారభ్యఏతత్క్షణపర్యంతంసంభావితసమస్తపాపక్షయార్థం ఉత్తరోత్తరయోగ్యతాసిద్ధ్యర్థంశ్రీనగరేశ్వరప్రీత్యర్థం పురాణోక్తప్రకారేణ చౌలహోమం ఆచరిష్యే। ఇతిసంకల్ప్య। తత్రయథాసంభవతంత్రవ్యవహారార్థం యథాసంభవద్రవ్యైఃసమిధంతండులాజ్యద్రవ్యేణ పురాణతంత్రైశ్చసద్యోఽఆచరిష్యే। ఇత్యన్వాధాయచౌలహోమఅన్వాధానః। ముహూర్తసుముహూర్తమస్తు। పరిస్తరణాదిపాత్రాసాధనంకృత్వా। వ్రీహియవమాషతిలగోధూమానాంపృథక్పాత్రాణిశరావాణినిధాయ। చౌలహోమేబ్రహ్మత్వందత్వాపూర్వవత్క్రియాతంత్రేషుగ్రాహ్య। అగ్నింబ్రహ్మాణంఅలంకృత్వా। త్రయోదశసమిద్భిఃపూర్వోక్తఇధ్మాధానశ్లోకైః। అగ్నౌఇధ్మసమర్ప్యపూర్వవత్క్రమేణఆజ్యాహుతిర్హుత్వా శేషేణస్విష్టకృతమిత్యాదిపూర్ణాహుతిపర్యంతంకృత్వా। ప్రణీతాపాత్రస్యపుష్పాక్షతైఃశిరసిధారయేత్। అథకుమారస్యశిరసికుంభోదకేనప్రోక్ష్య। నవనీతఘృతేనవాశిరసిప్రదక్షిణంకృత్వాత్రీన్దర్భాన్గృహీత్వా। క్షురే

ణమేనసవితాబృహస్పతేయత్ క్షురేణ తేనవచసాసూర్యేణ తత్సవితామహీ
ఇతిశ్లోకైః దక్షిణకర్ణప్రదేశేశిరః పృష్ఠమూలేచ వామకర్ణప్రదేశేత్రీక్షద
ర్భాఖ్ఛిద్య తత్కుమారాంజలౌనిక్షిపేత్। గోమయేన వ్రీహియవమాషతి
లగోధూమాన్ విక్షిపేత్ । గచ్ఛగచ్ఛమహాదేవేతి హోమశేషం సమాప్య।
సమాప్తిః॥

(౨౨) తా॥ చౌలప్రారంభము॥ ముందుగాచౌలకర్మాంగమైనపుణ్యా
హవాచనమును జేయవలయును. పిమ్మటనాందిని ముగింపవలయును. పిమ్మట
"యజమానకుమారస్య...ప్రతిష్ఠాపనంఆచరిష్యే" అనుమంత్రముచేత సం
కల్పమునుచేసి యగ్నిమూర్తిధ్యానమునుచేయవలయును. అంతటమరల "య
జమానకుమారస్య...చౌలహోమంఆచరిష్యే" అనిసంకల్పమును జేయవల
యును. పిమ్మట "తత్రయథాసంభవ...ఆచరిష్యే" అని సంకల్పమునుచేసి
"ఇత్యన్వాధాయ" అనునదిమొదలుకొని "శిరసిధారయేత్" అనువఱకును
చెప్పబడినయన్వాధానాది పూర్ణాహుతివరకునుగల కర్మములనుచేయవల
యును. అనంతరమందు బాలునియొక్క శిరస్సునందు కుంభోదకముచేత ప్రో
క్షణనుచేయవలయును. పిమ్మటనవనీతఘృతముచేత శిరస్సునందు మార్జనము
నుజేసిమూడుదర్భలనుగ్రహించి "క్షురేణయేనసవితా...తత్సవితామహీ"
అనుశ్లోకములచేత దక్షిణకర్ణప్రదేశమునందు శిరఃపృష్ఠమూలమునందు
వామకర్ణప్రదేశమున మూడుదర్భలనుఛేదించి కుమారునిదోసిలియందుంచ
వలయును. పిమ్మటగోమయముచేత వ్రీహియవమాషతిలగోధూమములనుంచి
"గచ్ఛగచ్ఛమహాదేవ" అని హోమశేషమును సమాప్తిని బొందింపవలయు
ను. ఇట్లనిచౌలవిధిసమాప్తము.

—— * అథోపనయనప్రారంభః. * ——

(౨౩) ఏవంగుణేత్యాదిశుభతిథౌమమకుమారస్య స్వధర్మయోగ్యతా
సిద్ధ్యర్థంపురాణతంత్రోక్తప్రకారేణఉపనయనమాచరిష్యే। ఇతిసంకల్ప్య। కౌ
పీనంధారయిత్వా। స్వధర్మయోగ్యతాసిద్ధ్యర్థంగోపీచందనధారణంఆచరిష్యే
జలక్రీడాసుగోపీనాంద్వారావత్యాంభవంతథా। గోపీచందనమిత్యుక్తమతః
శాంతింప్రయచ్ఛమే। ఇతిగోపీచందనధారణం। స్వధర్మపరితోషాయసుము
హూర్తేచఆచరేత్। అథమంగలాష్టకంపఠిత్వా। ఉపనయనముహూర్తనుము
హూర్తపస్తు। అస్యాయంక్రమః। వస్త్రాజినోపవీతంచమౌంజీదండప్రదాయ

కం| నామత్రయోపదేశంచ అర్ఘ్యత్రయముదాహృతం | ఏవంగుణేత్యాదిశుభతిథౌమమస్వధర్మయోగ్యతాసిద్ధ్యర్థం హరిద్రావస్త్రధారణంఆచరిష్యే | పుష్టింహరిద్రసంయుక్తంధారయేచ్ఛుచిరూపకం | ఆయుర్బలంయశస్సౌఖ్యంవస్త్రాణాంధారణంశుభం | మమశుచిత్వసిద్ధ్యర్థంఅంజనధారణంఆచరిష్యే | పంచభూతాత్మకోవాయురూపం అంజనమేవచ| శుచిత్వంధర్మసిద్ధ్యర్థంఅంజనంధారణంశుభం| ఇతిఅంజనధారణం| తండులస్యోపరిహరిద్రాయుక్తదేవతాంనిధాయ| ధ్యానావాహనాదిపూజాంకుర్యాత్| దానమంత్రః| ఉపవీతంతుయద్దానంబ్రహ్మవిష్ణుశివాత్మకం| బ్రాహ్మణస్యకరేదత్వాధారయేత్సర్వకాలికే| ఇతిఉపవీతదానం| మమస్వధర్మయోగ్యతాసిద్ధ్యర్థం ఉత్తరోత్తరఆయుష్యాభివృద్ధ్యర్థంశ్రేయోభివృద్ధ్యర్థం యజ్ఞోపవీతధారణం ఆచరిష్యే| మంత్రం| శుభంత్రినవసూత్రంతుపవిత్రంపాపనాశనం| ఆయుస్తేజోయశస్సౌఖ్యంవటుకర్మక్రియాత్మకం | యజ్ఞోపవీతీకృతభోగ్యరాజోగణాధిరాజోచ్యుత పాదపద్మం| ఏతత్ శ్లోకద్వయేనయజ్ఞోపవీతధారణం | మమశరీరశుద్ధ్యర్థంమౌంజీధారణంఆచరిష్యే| తండులస్యోపరిమౌంజీపూజయేత్ | త్రిమూర్తిగుణాయుక్తంగ్రంథిద్వయసమన్వితం | రజ్జురూపాత్మకంమౌంజీధారయేద్ధర్మసాధనం| ఇతిమౌంజీధారణం | దండః | గోసర్పనివారణార్థందండధారణంఆచరిష్యే| తండులస్యోపరిదండపూజాంకుర్యాత్ | గోసర్పభయనాశాయదండంసర్వగుణాత్మకం| పవిత్రంధారయామ్యద్యదండధారణమేశుభం| ఇతిదండధారణం|| ఏవంగుణేత్యాదిశుభతిథౌ మమకుమారస్య నామత్రయోపయోగ్యతాసిద్ధ్యర్థంశరీరశుద్ధ్యర్థంశ్రీనగరేశ్వర ప్రీత్యర్థంతదంగత్వేన బ్రాహ్మణపూజాం ఆచరిష్యే| శ్రీనగరేశ్వరరూపాయ బ్రాహ్మణాయగంధాదిసకలారాధనేష్వర్చితంనమః| నామత్రయోపదేశయోగ్యతాసిద్ధిరస్తు| వస్త్రాలంకారసంయుక్తభూషణందక్షిణాంతథా| ఆచార్యంపూజయేద్యస్తుప్రణామంభక్తిపూర్వకం| ఇత్యాచార్యపూజావిధిః|| తదుపరితత్కులస్థానాంప్రణమ్య తతఃజనకపూజామాచరిష్యే| తం ప్రణమ్యఉపదేశస్యశిక్షాంకల్పయేత్| వృక్షారోహంనకుర్వీతనకూపమవరోహయేత్| నగ్నస్నానంనకుర్వీతపరస్త్రీగమనంచరేత్ | దేవతాబ్రాహ్మణపూజాచస్వధర్మాచరణంతథా| ధర్మార్థకామసహితాస్వస్త్రీశయనకాంక్షిణః | దేవతాగురుమిత్యర్చ్య ప్రాతఃసంధ్యాంసదాభజేత్ | ఇత్యాదితానిధర్మాణిస్వస్థచిత్తోసుఖీభవ | ఏవంకుమారస్యహితశిక్షా | ఆదౌ

పదేశః, అచ్యుతాయఅనంతాయగోవిందాయనమోనమః । ఇతినామోపదే
శంచవ్యాసోక్తంలోకపావనం । ఇతినామోపదేశః । ప్రాతర్మాధ్యాహ్నసా
యాహ్నత్రిమూర్తీవేదమాతరః । చతుర్వింశద్వర్ణరూపాగాయత్రీభాస్వతేన
మః । ఇతివ్యాసోక్తజపః । ఏవంగుణేత్యాదిశుభతిథౌపూర్వోక్తసంధ్యావంద
నయోగ్యతాసిద్ధ్యర్థంశ్రీనగరేశ్వరప్రీత్యర్థం ఛాయాసమేతశ్రీసూర్యనారాయ
ణప్రీత్యర్థం అర్ఘ్యత్రయంఆచరిష్యే । దివాకరనమస్తుభ్యంపాపమన్నంచఉద్ధ
ర । త్రయీమయీచవిశ్వాత్మన్గృహాణార్ఘ్యంనమోస్తుతే । ఏహిసూర్యసహ
స్రాంశో తేజోరాశిజగత్పతే । అనంతపాహిమాంభక్త్యా గృహాణార్ఘ్యం న
మోస్తుతే । ఉదయేబ్రహ్మణోరూపంమాధ్యాహ్నేతుమహేశ్వరః । సాయా
హ్నేచస్వయంవిష్ణుత్రయీమూర్తిదివాకరః । ఇదమర్ఘ్యంనమః । ఇత్యర్ఘ్యత్ర
యందత్వా । ఇతిశ్లోకత్రయేణకుమారస్యాంజలినాముక్తాప్రవాళపూగనారి
కేళగంగాజలైస్సహ అర్ఘ్యత్రయందత్వా॥అథఉపస్థానం॥ కాళింగగృహమా
ధ్యభాగనిలయం ప్రాచీముఖంవర్తులం రక్తంరత్నవిభూషిత ధ్వజరథంస్రగ్గంధ
వస్త్రాన్వితం । సప్తాశ్వంకమలద్వయాన్వితకరంపద్మాసనంకౌశికంమేరోర్దివ్య
గిరిప్రదక్షిణకరం సేవామహేభాస్కరం । ఇతిసూర్యనారాయణాయనమః । అ
థాగ్నికార్యం । ఏవంగుణేత్యాదిశుభతిథౌమమఆయుష్యసుగుణానేకసురూప
మంగళాభివృద్ధ్యర్థంశ్రీనగరేశ్వరప్రీత్యర్థంసాయంప్రాతరగ్నికార్యంఆచరిష్యే
అగ్నిమూర్తిధ్యానాదిఅలంకారంకృత్వాఆధారమగ్నిసమిధాంవర్చశ్రేయోభి
వర్ధిషం । జాతవేదప్రసీదస్వగృహాణసఫలంకురు । అగ్నయేనమః । వర్చసాఇతిక
రద్వయంతాప్య । ముఖంస్పర్శయేత్ । తతఃఅగ్నిముఖోస్థానం । శ్రియందేహియ
శోదేహితేజస్వీచహుతాశన । ఆయుస్తేజోబలందేహినమస్తేహవ్యవాహన ।
ఇత్యగ్నిమభివాద్య । తదనంతరంమేధావిధారణం । ఇతితంత్రోక్తప్రకారఅ
గ్నికార్యంసమాప్తం । అథభాసింగధారణం ॥ శోభనంశీర్షమారోహభాస
ద్యుతిముఖంశుభం । అలంకురుష్వసతతంశ్రేయాంసిబహుసంమతం । జామ
దగ్నిస్త్రీయంభూమిఃశ్రద్ధామైసముపాహరత్ । తత్వాయాస్యమహాతేజాబ
ధ్నామిసహవర్చసా । ఇతిభాసింగధారణం । అథపూర్ణాహుతిః । సర్వంపూ
ర్ణాహుతించైవహోమాంతేచప్రతిష్ఠితం । ఆయుఃశ్రేయసంవృద్ధిం శ్రీయ
తాంపావకోనలః । ఇతిపూర్ణాహుతిః॥ గచ్ఛగచ్ఛమహాదేవేతి । హోమంసం
పూర్ణం॥ అథమాతృభిక్షా॥ భిక్షాందేహిభవంతీతి । భిక్షామధ్యేసువర్ణమౌక్తి

క్ప్రవాళైః సహగోధూమతండులైః సహాభిక్షాందత్వా । తదుపరి ఉపనయనాంగసభాపూజాంకుర్యాత్ । తాంబూలసహదక్షిణాందత్వా । ఇతిపురాణతంత్రోక్తఉపనయనప్రయోగఃసమాప్తిః॥ తత్పరదినే । పుణ్యాహంకృత్వాదండమౌంజీమజినంవిసృజ్య । తదంగదీక్షాహరిద్రావస్త్రంవిసృజ్య । నూతనవసనంధారయేత్ । తదుపరివసంతమాధవపూజాంఆచరిష్యే । పూజాసంపూర్ణానంతరంవిధ్యుత్సవంకుర్యాత్ । అథతర్పణవిధిః॥ దేవర్షీంశ్చపితౄంశ్చాపిసగణాంశ్చసపత్నికాః । తత్పితాచసపుత్రాశ్చతర్పయామియథాక్రమమితి । సవ్యోపవీతీదేవాంశ్చనివీతిఋషయస్తథా । అపసవ్యోపితౄణాంచతర్పయామివిధిస్మృతం । తతఃవ్యాసః॥ దేవాన్ తర్పయామినమః । దేవగణాంస్తర్పయామినమః । దేవపత్నీస్తర్పయామినమః । దేవపితౄన్ స్తర్పయామినమః । దేవపుత్రాంస్తర్పయామినమః । సర్వేభ్యోదేవేభ్యస్తర్పయామిస్తర్పయామినమః । నివీతి । ఋషీంస్తర్పయామినమః । ఋషిగణాంస్తర్పయామినమః । ఋషిపత్నీంస్తర్పయామినమః । ఋషిపితౄన్ స్తర్పయామినమః । ఋషిపుత్రాంస్తర్పయామినమః । సర్వాన్ ఋషీన్ స్తర్పయామినమః । ప్రాచీనావీతీ । పితౄన్ స్తర్పయామినమః । పితృగణాంస్తర్పయామినమః । పితృపత్నీస్తర్పయామినమః । పితృపుత్రాస్తర్పయామినమః । సర్వాన్ పితౄన్ స్తర్పయామినమః । ఇతిపురాణతంత్రోక్తదేవఋషిపితృతర్పణంసమర్పయామినమః॥

(౨౩) తా॥ ఉపనయనవిధి॥ "ఏవంగుణేత్యాది...ఉపనయనమాచరిష్యే,, అనిసంకల్పమును జేయవలయును. పిమ్మటకౌపీనమును ధరింపవలయును. అంతట, "జలక్రీడాసుగోపీనాం...సుముహూర్తేచఆచరేత్,, అనుమంత్రముచేత గోపీచందనమునుధరింపవలయును. పిమ్మట మంగళాష్టకమును పఠించి "ఉపనయనము...మస్తు,, అనిచెప్పవలయును. అంతట "వస్త్రాజినోపవీతంచ,, అనునదిమొదలుకొని "వస్త్రధారణమాచరిష్యే,, అనువఱకును చెప్పబడిన మంత్రములనుచ్చరించుచు సంకల్పమును జేయవలయును. పిమ్మట క్రమముగ, అంజనధారణము, ధ్యానావాహనాదిపూజనుచేయవలయును. పిమ్మట, "ఉపవీతంతుయద్దానం...త్సర్వకాళికే,, అనుమంత్రముచేత ఉపవీతదానమునుచేయవలయును. అంతట "మమస్వధర్మ...ధారణంఆచరిష్యే,, అనిసంకల్పమునుచేసి "శుభంత్రినవసూత్రంతు...చ్యుతపాదపద్మమ్,, అనుమంత్రముచేత యజ్ఞోపవీతధారణను చేయవలయును. అంతటమౌంజీధారణకు

గాసంకల్పమునుచేసి తండులరాశిమీద మౌంజీపూజను చేయవలయును. పి
మ్మట "త్రిమూర్తిగురుణా...ధర్మసాధనమ్,, అనుమంత్రముచేత మౌంజీధా
రణనుచేయవలయును. పిమ్మటమరలసంకల్పమునుచేసి బియ్యపురాశిమీద దం
డమునుపూజించి "గోసర్పభయ...రణమేశుభమ్,, అనుమంత్రముచేత దం
డధారణను చేయవలయును. పిమ్మట ,,ఏవంగుణేత్యాది ... పూజాంఆచరి
ష్యే,, అనిసంకల్పమునుచేసి ,,శ్రీనగరేశ్వరరూపాయ బ్రాహ్మణాయ,, అ
నునదిమొదలుకొని ,,ప్రణామంభక్తిపూర్వకమ్,, అనువఱకునుచెప్పబడిన మం
త్రములచేత ఆచార్యపూజను చేయవలయును. పిమ్మట తత్కులస్థులకు నమ
స్కారమునుచేసి జనకపూజనుగుఱించి సంకల్పమునుచేయవలయును. పిమ్మ
ట ,,తంప్రణమ్యోపదేశస్యశిక్షాంకల్పయేత్,, అనునది మొదలుకొని ,,వృక్షా
గ్రోహంనకుర్వీత,, అనునది మొదలుకొని ,,స్వస్థచిత్తోసుఖీభవ,, అనువఱకు
నుచెప్పబడిన మంత్రములచేత తండ్రియగువాఁడుపదేశమును చేయవలయును.
పిమ్మట, అచ్యుతానంతగోవిందనామత్రయోపదేశమును తండ్రిచేతచేయింప
వలయును. అంతట ,,ప్రాతర్మధ్యాహ్నసాయాహ్నే,, అనునది మొదలు
కొని ,,గాయత్రీభాస్వతేనమః,, అనుమంత్రముచేత వ్యాసోక్తజపమును చే
యవలయును. పిమ్మట ,,ఏవంగుణేత్యాది...అర్ఘ్యత్రయందత్వా,, అనువ
ఱకునుచెప్పబడినమంత్రములచేత అర్ఘ్యత్రయమును చేయవలయును. పిమ్మ
ట, ,,కాళింగగృహమాద్యభాగనిలయం...సూర్యనారాయణాయనమః,, అ
నుమంత్రముచేతఉపస్థానమునుచేయవలయును. పిమ్మట,,ఏవంగుణేత్యాది...
కార్యంఆచరిష్యే,, అనిసంకల్పమునుచేసి ,,అగ్నిమూర్తిధ్యానాది,, అనునది
మొదలుకొని ,,బధ్నామిసహవర్చసా,, అనుమంత్రమువఱకును చెప్పబడినమం
త్రములచేత అగ్నికార్యభాసింగధారణములను చేయవలయును. పిమ్మట ,,స
ర్వంపూర్ణాహుతించైవ...గచ్ఛగచ్ఛమహాదేవ,, అనుమంత్రముచేత పూర్ణా
హుతినిచేయవలయును. పిమ్మట ,,భిక్షాంచేహి...సహాభిక్షాందత్వా,, అ
నుమంత్రముచేత మాతృభిక్షనుపుచ్చుకొనవలయును. పిమ్మట, ఉపనయనాంగ
సభాపూజనుచేయవలయును. అనంతరమందు తాంబూలదక్షిణాదికమునివ్వ
వలయును. ఇట్లువురాణతంత్రోక్తమైన యుపనయన ప్రయోగము సమాప్త
మయ్యె. ఈవిధముగనుపనయనమునుచేసికొనిన మఱుదినమునందుపుణ్యాహ
వాచనమును చేసిదండమును, ముంజను, అంజనమును విసర్జింపవలయును.

మఱియును, ఉపనయనాంగమై దీక్షాహారిద్రావస్త్రమును విడిచిపెట్టవలయును. అంతటనూతనవస్త్రమును ధరింపవలయును. అనంతరమందు వసంతమాధవపూజను చేసిపూజసంపూర్తియైనపిమ్మట విధ్యుత్సవమును చేయవలయును.

——— ✻ అథవివాహప్రకరణమ్. ✻ ———

(౨౪) తత్రవరపరీక్షాలక్షణం । విద్యాబుద్ధిస్తువిప్రాణాంబాహుజం క్షత్రియాణాంతథా। ధనవృద్ధిస్తువైశ్యానాంధాన్యవృద్ధిస్తుశూద్రజః । అత్రవిశేషమాహ ॥ శీలంరూపజకీర్తిమద్గుణయుతాంఅర్థాతురం అర్థజంతూలాదిక్రయతంత్రజాలకుశలంవిద్వత్ప్రియంధార్మికం । మాతృభ్రాతృపితృసబాంధవజనైకాంతఃసదాబుద్ధిమాన్ । ఏవంసద్గుణభూషణంచపురుషంసంప్రార్థయేభక్తితః । మాణిక్యాదిషురత్నేషుపరీక్షాద్యుపజీవినః । వరశ్రేష్ఠస్తువైశ్యానాంధార్మికంబ్రాహ్మణప్రియం । ఇతిపురాణతంత్రోక్తవైశ్యవరపరీక్షాసమాప్తిః॥

(౨౪) తా॥ వివాహప్రకరణము॥ వరపరీక్షాలక్షణము॥ "శీలంరూపకీర్తి...బ్రాహ్మణప్రియమ్,, మంచిస్వభావముగలవాడును, మంచిరూపముగలవాడును, మంచిగుణములుగలవాడును, ద్రవ్యార్జనపరుడును, విశేషముగద్రవ్యముగలవాడును, క్రయవిక్రయవ్యాపారములయందు మిగులసమర్థుడును, విద్వాంసులయందు ప్రియముగలవాడును, ధర్మబుద్ధిగలవాడును, తల్లిదండ్రులయందును, అన్నదమ్ములయందును, బంధువులయందును, ప్రియముగలవాడును, సకలసద్గుణములుగలవాడును, నగుపురుషుని వరింపవలయును. మఱియును, మాణిక్యాదులను పరీక్షించుచు జీవించువాడు వైశ్యులలోనుత్తముడు. మఱియును, ధార్మికుడును, బ్రాహ్మణ ప్రియుడునునగు వైశ్యుడు పరమోత్తముడు. బ్రాహ్మణులలో విద్యాబుద్ధులుగల బ్రాహ్మణుడును, క్షత్రియులలో బాహుబలముగలవాడును, వైశ్యులలోనధికధనవంతుడును, శూద్రులలోవిశేషముగధాన్యసమృద్ధిగలవాడును, కన్యాదానమునుపొందుటకుదగినవారలని తెలిసి యిట్టిగుణములుగలవైశ్యుని వరింపవలయును. ఇట్లువైశ్యవరపరీక్షసమాప్తము.

——— ✻ అథనిశ్చయతాంబూలమ్. ✻ ———

(౨౫) మాంగల్యద్రవ్యేణవస్త్రాభరణైస్సహావరోకన్యాగృహమాగత్యప్రాఙ్ముఖోవరఃఉపవిశ్యవరస్యదక్షిణభాగేకన్యాప్యుపవిశ్య । అత్రకులశీలవయోరూపోవిత్తవిద్యాయుతోపిచ ॥ వరాయరూపయుక్తాయ కన్యాందద

ద్యాద్గుణాన్వితాం। ఇతిశాస్త్రోక్తంవిచార్య ॥ అథవాగ్దానాంగభూతగణపతిపూజాంఆచరిష్యే। గణపతయేనమః। ధ్యానావాహనాదిపూజనంనమః। దేవేంద్రాణినమస్తుభ్యందేవేంద్రప్రియభామినీ । వివాహదానమారోగ్యంకన్యాదానంచదేహిమే" ఇతిశచీప్రార్థనా ॥ కన్యాపూర్వకం ॥ గోత్రప్రవరాదిత్రిపురుషాద్దేశాక్రమేణోచ్చార్య। వాచాదత్తామయాకన్యాపుత్రార్థంస్వీకృతాన్వయా । కన్యావలోకనవిధానిశ్చితత్వంసుఖీభవ । ఏభిఃశ్లోకైఃకన్యాజనకస్యవాచ్యం। తాంబూలాదికందత్వా। తత్రవరపితాచదత్వా । ఏతత్శ్లోకంవరస్యాపితావాచయేదితి। తాంబూలాదికందత్వా । వాగ్దానముహూర్తఃసుముహూర్తమస్తు। తతఃపరంవస్త్రాభరణైఃకన్యామలంకృత్వా । వాగ్దానకాలేలక్ష్మీనారాయణప్రీత్యర్థంతాంబూలదానంఆచరిష్యే । ఆశీర్వాదపూర్వకం నీరాంజనంకుర్యాత్। ఇతిపురాణతంత్రోక్తకన్యానిశ్చయసమాప్తిః॥

(౨౫) నిశ్చయతాంబూలము॥"మాంగల్యద్రవ్యేణ...గణపతిపూజాం ఆచరిష్యే,, వరుడగువాడుబంధుజనులనువెంటబెట్టుకొని మంగళద్రవ్యములను వస్త్రాభరణాదులతోగూడ దీసికొనిపోయి కన్యాదాతయింటియందు తూర్పుదిక్కునకభిముఖుడై కూర్చుండవలయును. అప్పుడావరునియొక్క దక్షిణభాగమునందిరుపురుకన్యలను కూర్చుండబెట్టవలయును. పిమ్మట కులశీలవయోరూపములును, విత్తవిద్యలును, గలవీరునకు కన్యాదానమును జేయవలసినదనిచెప్పిపిమ్మట విఘ్నేశ్వరపూజకుసంకల్పింపవలయును. అంతట ,,గణపతయే... దేహిమే,, అనుమంత్రముచేత గణపతిపూజనుచేయవలయును. పిమ్మట ,,కన్యాపూర్వకం గోత్రప్రవరాది...జనకస్యవాచ్యమ్,, అనుమంత్రముచేత కన్యాపూర్వకముగ త్రిపురుషనామముల నుచ్చరించి తండ్రియగువాడు కన్యాదానముచేసెదనని వాగ్దానమునుచేయవలయును. పిమ్మటనుభయకులములవారును తాంబూలములనిచ్చుకొనవలయును. అంతట వరుడు తెచ్చియిచ్చిన వస్త్రాద్యాభరణములచేత కన్యకకలంకారమునుచేసి ,,వాగ్దానకాలే...బూలదానంఆచరిష్యే,, అనుమంత్రముచేత వాగ్దానసంకల్పమును జేయవలయును. అంతటఆశీర్వాద నీరాంజనముల నివ్వవలయును. ఇట్లుని పురాణతంత్రోక్తమైన కన్యానిశ్చయతాంబూలవిధానము సమాప్తము.

—— ❋ అథలగ్నపత్రికా. ❋ ——

(౨౬) ఆదిత్యాదిగ్రహాం । తాంబూలఫలప్రష్పాదిపూర్ణాంజలిరుపా

గతః। క్రస్తానివేద్యదైవజ్ఞఆత్మరాశిసజన్మకం । పంచాంగశుద్ధదివసేచంద్రతా రాబలాన్వితే । నిష్పంచకేసులగ్నేచక్రూరదోషాదివర్జితే । శుభేముహూర్తే సుహూమం । దంపత్యోఃసుఖప్రాప్తయేఏవంలిఖిత్వాసంపూజ్యగ్రహాస్యుఃఫల దాయకాః। ఇతిలగ్నపత్రికాసమాప్తా॥

(౨౮) తా॥ లగ్నపత్రిక॥ ,,ఆదిత్యాదిగ్రహం। తాంబూలఫల...గ్రహాస్యుఃఫలదాయకాః,, తాంబూలము మొదలుగాగల మంగళ ద్రవ్యములను జ్యోతిషుడగు బ్రాహ్మణునకు సమర్పింపవలయును. అంతట నాబ్రాహ్మణుడు పంచాంగశుద్ధికలదియును, తారాబలచంద్రబలములతో గూడుకొనినదియును, నిష్పంచకమైనదియును, మంచిలగ్నము గలదియును, క్రూరగ్రహవేధాదిదోషములు లేనిదియును, నగుశుభముహూర్తదివసమునందు వివాహమును జేయుటకు యుక్తముగనున్నదనినిశ్చయించి యొకపత్రికయందువ్రాసి గ్రహములన్నియును శుభమునుగలుగజేయుగాత, అనివ్రాయవలయును. ఇట్లని లగ్నపత్రికావిధిసమాప్తము.

అథవివాహమంటపప్రారంభః.

(౨౯) వివాహమాసేశుభవాసరేచగణేశ్వరంభక్తియుతోక్రమేణ। విచిత్రచిత్రైశుభమంటపేచ స్తంభప్రతిష్ఠాంచశుభప్రదేశే॥ ఇతిమంటపప్రారంభసమాప్తః॥ అథసమావర్తనం॥ఆయంపుణ్యాహనాందీఅగ్నిముఖంకృత్వా।ఏవంగుణేత్యాదిశుభతిథౌ మమజ్ఞానాజ్ఞానకృతసమస్తపాపక్షయార్థంగృహస్థాససిద్ధ్యర్థంసమస్తఅభ్యుదయాది సకలఫలావాప్త్యర్థం శ్రీనగరేశ్వర ప్రీత్యర్థం తంత్రోక్తప్రకారేణ వ్రతసువ్రతగోదానసమావర్తనంఆచరిష్యే । తదంగమన్వాధానః। తత్ర । తంత్రపరిగ్రహార్థంవహ్నిఅచ్యుతాదినామత్రయం ప్రత్యేకంవసుబాణగృహరుద్రసంఖ్యాకైఃసమిధాజ్యతండులైశ్చ శేషేణ పూర్ణాహుతిపర్యంతం। సద్యోఆచరిష్యే। అగ్నయేనమః। సమావర్తనహోమేఅన్వాధానముహూర్తసుముహూర్తమస్తు। పరిస్తరణం। పాత్రాసాదనంకృత్వాతత్పాత్రేఘృతసంశోధ్యఅగ్నిమలంకరణం ఇధ్మప్రదక్షిణం । తత్రప్రధానహోమః। అచ్యుతానంతగోవిందాయనమః ఇతినామత్రయైశ్చ ఆజ్యైః అష్టాహుతీఃప్రథమవ్రతం। పంచమాహుత్యాద్వితీయవ్రతం । నవమాహుత్యాతృతీయవ్రతం । ఏకాదశాహుత్యాచతుర్థవ్రతం । ఏతద్వ్రతసాంగతాఫలసిద్ధ్యర్థంగోదానంఆచరిష్యే । గవామంగేషుతిష్ఠంతి। ప్రముచ్ఛమే । ఇదంగోదానంస్వీకృత్యమమ

పుణ్యాచతుష్టయవ్రతఫలసాంగతాసిద్ధిరస్తు। కలశోదకేనశిరసిప్రోక్ష్యఘృతేనవా నవనీతేనవాశిరసిప్రదక్షిణంకృత్వాపునఃసంప్రోక్ష్య సుకోమలచూతపర్ణైశ్చ దంతధావనాదిగండూషమాచరేత్। హస్తంప్రక్షాళ్య। హారిద్రావస్త్రంధారయేత్। చక్షుద్వయేఅంజనంధారయేత్। మృగనాభ్యాదిఅష్టగంధమనులిప్య అత్రప్రవాళమాలాంసంధార్యకంఠేహస్తేచకంకణౌ। వివాహార్థంశివేగౌరికన్యాందేహియశస్కరీం। ఏతత్శ్లోకేనప్రవాళమాలాంకంఠేధారయేత్। స్వర్ణమయసౌభాగ్యవీరేష్టిల్వాభాసింగంధారయేత్। అగ్నికార్యంకృత్వా।తదుపరిపాదుకద్వయంపాదయోఃప్రక్షిప్య। నూతనవస్త్రైసువర్ణయుక్తసోపస్కరంగృహ్యాదక్షిణభుజేధారయేత్। హస్తేవేణుదండంగృహీత్వా। వర్ణనేతా౹హితంఛత్రంపీతవస్త్రవపాహ్వయం। వివాహార్థంమయాగత్వాగంగాచరణసన్నిధౌ। ఏవంశ్లోకంపఠిత్వా। ఛత్రఛాయయామహావిభవైఃగంగాప్రయుక్తం కించిదుదఙ్ముఖంకించిద్దూరంగత్వా। పితాపుత్రంలౌకికవచనేనసంభాష్య। శ్వశురఃవరంసంభాష్య। పునఃమంటపంప్రవేశ్య। అగ్నిమలంకృత్య। శేషేణత్యాదిపూర్ణాహుతింకృత్వాప్రదక్షిణం। మేధావీధారణం। గచ్ఛగచ్ఛమహాదేవేతి ఉదఙ్ముఖఃపూజాంకృత్వాఫలతాంబూలదానం। యథాశక్తిబ్రాహ్మణేభ్యోదక్షిణాందత్వాతదుపరి మౌంజీదండహారిద్రావస్త్రాణి బ్రాహ్మణాయదద్యాత్। తతఃఆశీర్వాదపూర్వకం నీరాంజనంకుర్యాత్। ఇతిపురాణతంత్రోక్తవిధాసమావర్తనఃసమాప్తః॥

(౨౭) తా॥ వివాహమంటపప్రారంభము॥ ‚‚వివాహమాసే...శుభప్రదేశే,, అనుమంత్రముచేత మంటపప్రారంభమును చేయవలయును. అంతట ‚‚అయంపుణ్యాహనాంది...గోదానసమావర్తనంఆచరిష్యే,, అనిసంకల్పమును జేసిసమావర్తనమును చేయవలయును. పిమ్మట సమావర్తనాంగమై నయన్వాధానమును చేయవలయును. ఆయన్వాధానమునందు ‚‚తంత్రపరిహారార్థం...అన్వాధానముహూర్తం సుముహూర్తమస్తు,, అనుమంత్రముచేత సంకల్పాదిసర్వవిధులను నెరవేర్చవలయును. పిమ్మట ‚‚పరిస్తరణంపాత్రాసాదనం...ప్రదక్షిణం,, అనుమంత్రముచేత పాత్రాసాదనమునుచేయవలయును. అనంతరమందు ‚‚అచ్యుతానంతగోవిందాయనమః...ఏకాదశాహుత్వాచతుర్థవ్రతమ్,, అనుమంత్రముచేత ప్రధానహోమమును చేయవలయును. పిమ్మట ‚‚ఏతద్వ్రతసాంగతా...ఆచరిష్యే,, అనిగోదానమంత్రము

చేత సంకల్పమునుచేసి "గవామంగేషుతిష్ఠంతి... ప్రయచ్ఛమే,, అనుమంత్రముచేత గోదానమునుచేయవలయును. పిమ్మట "ఇదంగోదానం... సాంగతాసిద్ధిరస్తు,, అనియుచ్చరించి కలశోదకముచేత శిరస్సునందు ప్రోక్షింపవలయును. అనంతరమందు ప్రదక్షిణమునుచేసి మరలసంప్రోక్షణనుజేసిసుక్షోమయును. అనంతరమందు ప్రదక్షిణమును చేసి మరలసంప్రోక్షణను జేసిసుక్షోమ ... పిల్చమాతపర్ణములచేత దంతధావనాది గండూషమునాచరింపవలయును. పిమ్మటహస్తప్రక్షాళనమును చేసికొని హరిద్రావస్త్రమును ధరింపవలయును. నేత్రద్వయమునందును కాటుకనుధరింపవలయును. పిమ్మటకస్తూరిమొదలుగాగలయష్టగంధములను లేపనముచేసికొని ప్రవాళమాలికను వైచుకొని హస్తములయందు కంకణములను ధరింపవలయును. "వివాహార్థంశివేగౌరి...యశస్కరీమ్,, అనుశ్లోకముచేత పవడాలదండను కంఠమునందు ధరింపవలయును. అనంతరమందు స్వర్ణమయసౌభాగ్య పీఠమునందుగూర్చుండి భాసింగమును (భాషికమును) ధరింపవలయును. పిమ్మటనగ్నికార్యమును నెరవేర్చుకొని పాదుకద్వయమును పాదములయందుధరించి నూతనవస్త్రమునందు సువర్ణయుక్తసోపస్కరమునుగ్రహించి దక్షిణభుజమునందు ధరింపవలయును. పిమ్మటహస్తమునందు వేణుదండమునుగ్రహించి "వర్ణనేత్రాహితం...గంగాచరణసన్నిధౌ,, అనుమంత్రమునుపఠించి ఛత్రమునుధరించి ఛత్రఛాయయందుత్తరాభిముఖుడై గంగాయాత్రకనికొంచెముదూరముపోవలయును. అప్పుడుతండ్రియగువాడు తండ్రితో కొన్నిలౌకికవాక్యములను చేయవలయును. అనంతరమందు కన్యాదాతవరునితో సంభాషించి మరలతీసికొనివచ్చి మంటపమునందుకూర్చుండబెట్టవలయును. అనంతరమందు అగ్న్యలంకారమునుచేసి "శేషేణ,, అనుమంత్రముచేత పూర్ణాహుతినిజేసి ప్రదక్షిణమును చేయవలయును. అనంతరమందు మేధావీధారణమునుచేసి "గచ్ఛగచ్ఛమహాదేవ,, అనిఉదఙ్ముఖుడై పూజనుచేసి తాంబూలదక్షిణలను బ్రాహ్మణులకిచ్చి మౌంజీదండహరిద్రావస్త్రములను బ్రాహ్మణునకిచ్చి యాశీర్వచన నీరాంజనములనుజరిపింపవలయును. ఇట్లనిపురాణతంత్రోక్తమైన సమావర్తనవిధి ముగిసెను.

—— ※ స్వర్ణగణపతిపూజా. ※ ——

